


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 184 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 15 మార్చి 2025 | పేజీలు : 12 | వెల : 2/-



# జనసేన విజయకేతనం

- చరిచిన ఆ తొడల్ని బద్దలు కొట్టాం: పవన్ కల్యాణ్
- 100% స్ట్రైక్ రేటుతో ఘన విజయం సాధించాం
- నిలబడ్డాం.. 4 దశాబ్దాలటీడీపీని నిలబెట్టాం
- అసెంబ్లీ గేటును కూడా తాకలేవని సవాల్ చేశారు
- 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంటులో అడుగుపెట్టాం
- ఇప్పుడు జయకేతనం ఎగరేస్తున్నాం..
- వైసీపీ వాళ్లు మళ్లీ వస్తే తప్పు మనదే అవుతుంది
- రాజకీయాల్లోకి వచ్చి వేల కోట్లు సంపాదన
- ఆ డబ్బు కోసం అన్నాచెల్లెళ్లు కొట్టుకుంటే మనకు సమస్య ఎలా అవుతుంది?
- జనసేనకు తెలంగాణ జన్మస్థలం.. ఆంధ్ర కర్మ స్థానం

*దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన 'జయకేతనం' సభలో ఆయన ప్రసంగించారు. తొలుత తమిళంలో ప్రసంగం మొదలుపెట్టారు.*

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

'భయం లేదు. భయం లేదు.. భయమన్నది లేనే లేదు. ఒక దుర్నీతి దుర్జన లోకమంతా ఎదురొచ్చినా భయం లేదు.. భయం లేదు కాబట్టే అసలే చీకటి.. గాఢాంధకారమైన వెళ్లే దారంతా గోతులు గుంతలు, లోయలు



## పథకాల్లో వివక్ష ఉండదు

**పార్టీలకతీతంగా సంక్షేమం: చంద్రబాబు**
**వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి**
**సంక్షేమం వేరు.. రాజకీయ బంధాలు వేరు**
**వైసీపీ నేతలతో కలవొద్దు! వారిని దరి చేరనివ్వొద్దు**

*ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లాల కో-ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సమాచారం అందించాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకం కావాలి. జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి. మొదటిసారే పదవులు రాలేదని ఎవరూ అనుకోవద్దు, రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికి అవకాశాలు కల్పిస్తాం. ఆ బాధ్యత నాది. - చంద్రబాబు*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని టీడీపీ నేతలకు ఆ పార్టీ

## నిబద్ధతతో కూడిన రాజకీయాలకు ప్రతీక జనసేన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 'జనసేవా నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా

## దేశానికి ఉపయోగపడేలా పవన్ ఎదగాలి

**అందుకు మనమంతా అండగా నిలబడాలి: మంత్రి నాదెండ్ల**
**స్థానిక ఎన్నికల్లో నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని పిలుపు**



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** 'రాష్ట్రానికే కాదు దేశానికి ఉపయోగపడేలా డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎదగాలి. అందుకు మనమంతా అండగా నిలవాలి' అని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్ని అవమానాలు ఎదురైనా, ఓటమి పలకరించినా

## జగన్ ఇంకో ఇరవై ఏళ్లు హ్యాపీగా నిద్రపోవచ్చు!

**ఏ హాస్యగాడూ ఆయనంత గొప్పగా మాట్లాడలేరు**
**164 సీట్లలో విజయానికి పవన్ కష్టపడ్డారు**



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పిఠాపురంలో ఆయన విజయానికి మేమే కారణమని

## ఎన్టీఆర్‌కి వెన్నుపోటు... అంతా గ్రహాల ప్రభావమే !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్టీఆర్ పెద్దల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చేశారు. ప్రపంచ చరిత్ర అన్న పుస్తకాన్ని ఆయన రచించారు. ఆ పుస్తకావిష్కరణకు తోడల్లుడు ముఖ్యమంత్రి చంద్రబాబుని ముఖ్య అతిథిగా పిలిచారు. అలా మూడు దశాబ్దాల తరువాత ఇద్దరూ విభేదాలు మరచి ఒక్కటిగా జనాలకు కనిపించారు. ఇక అప్పటి నుంచి దగ్గుబాటి సోషల్ మీడియాలో యూ ట్యూబ్ చానళ్ళలో కనిపిస్తున్నారు. ఆయన ఒక యూ ట్యూబ్ చానల్ కి తాజాగా ఇచ్చిన

## కిరణ్ కుమార్ రెడ్డి మీద రాములమ్మ ఒక రేంజిలో ఫైరింగ్

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

ఉమ్మడి ఏపీ చివరి సీఎం గా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఆయన మూడేళ్ళ పాటు పాలించారు. ఆయన హయాంలోనే తెలంగాణా ఉద్యమం ఉధృతంగా సాగింది. ఈ క్రమంలో ఆయన ఉమ్మడి ఏపీ సీఎంగా అన్ని ప్రాంతాలకూ ప్రతినిధిగా తన బాధ్యతలను తాను నిర్వహించారు. అదే సమయంలో అధినాయకత్వం సూచనలను అమలు చేశారు. అయితే తెలంగాణావాదులలో మాత్రం ఆయన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు బద్ధ వ్యతిరేకిగా మారిపోయారు. దానికి కిరణ్ సీఎం గా తీసుకున్న కొన్ని చర్యలు కారణం. అంతే





## అతివకు అందలం!


**మహిళా సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం**
**ఎనిమిది నెలల్లో వరాల జల్లు కురిపించిన రాష్ట్ర సర్కారు**
**10.64 లక్షల మంది మహిళలకు 4,418 కోట్ల సంక్షేమం**
**శ్రీసత్యసాయి, కాకినాడ జిల్లాల్లో లక్ష దాటిన లబ్ధిదారులు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పేదింటి పడతులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. అతివల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇవ్వాలన్న సీఎం చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వివిధ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. జిల్లాల్లో వివిధ సంక్షేమ పథకాల కింద మహిళా లబ్ధిదారుల సంఖ్యను పెంచేందుకు నిరంతరం కలెక్టర్లను అప్రమత్తం చేస్తోంది. గడిచిన ఎనిమిది నెలల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ కలిపి మొత్తం 10,64,277 మంది మహిళలకు పింఛన్లు, డ్వాక్రా, దీపం 2.0 తదితర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.4,418 కోట్ల ఆర్థిక ప్రయోజనాలను అందించారు. అలాగే 2025-26 బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖకు రూ.4వేల కోట్లు కేటాయించారు. దీపం-2 పథకం కింద 90.1 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు

## అమరావతికి ప్రధాని మోదీ!

**ఏప్రిల్ 3, 4 వారాల్లో వచ్చే అవకాశం**

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతి పనులకు ఏప్రిల్ మూడు, నాలుగు వారాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేసే అవకాశముందని తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు అమరావతికి రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణ



## లీలావతి ఆస్పత్రిలో క్షుద్ర పూజలు




**ముంబై :** ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రికి సంబంధించిన పలు షాకింగ్ విషయాలు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా.. ఆస్పత్రిలోని ట్రస్టీల కార్యాలయం కింద మానవ ఎముకలు, పుర్రెలు, వెంట్రుకలు, కలశాలు కనిపించాయని చెబుతున్నారు. దీంతో.. క్షుద్ర పూజల అంశం తెరపైకి వచ్చింది. ఇదే సమయంలో.. రూ.1500 కోట్లకు పైగా స్కామ్ జరిగిందని అంటున్నారు. అవును... ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రిని నిర్వహిస్తున్న లీలావతి కీర్తిలాల్ మొహతా మెడికల్ ట్రస్ట్, మాజీ ట్రస్టీలు, సంబంధిత వ్యక్తులు రూ.1,500 కోట్లకు పైగా దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఎన్ ఫోర్స్

# ఎడిటర్ వాయిస్

## విపత్తు నేర్పే పాఠం!

దేశాల మధ్య, పట్టణాలు నగరాల మధ్య, గ్రామాల మధ్య, ఆఖరికి మనిషికీ మనిషికి మధ్య భౌతిక దూరం అనివార్యమై, కనీవినీ ఎరగని పరిస్థితి నెలకొంది. ఎల్లెడలా భయాందోళనలు అలముకున్నాయి. రోజువారీ జీవనం అస్తవ్యస్తమై పోయింది. మన దేశంలో మోడీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ఏర్పాట్లూ చేయకుండానే లాక్‌డౌన్ ప్రకటించటంతో కోట్లాదిమంది వలస కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షలాది మంది రోజుల తరబడి వందల కిలోమీటర్ల దూరం నడిచి, నానా ఇక్కట్లూ ఎదుర్కొన్నారు. అలాంటి సమయంలో దాహార్తికి నీరై, పగుళ్లు దేరిన కాళ్లకు చెప్పులై, నెత్తిన గొడుగులై, ఆకలికి ఇంత అన్నమై వలస జీవులను ఆదుకోవటానికి తోటి మనుషులు తోడై నిలిచిన తీరు గొప్ప మానవతా దృక్పథానికి అద్దం పట్టింది. కోవిడ్ రెండో దశలో వ్యాధి ప్రభావం ఎక్కువై, మరణాలు సంభవించిన ప్పుడు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ధనదాహం కంపరం పుట్టించింది. ఆధునిక వైద్య విజ్ఞానంతో ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు కంచాలు వాయించమని, చప్పట్లు కొట్టమని, దీపాలు వెలిగించమని చేసిన ప్రహసనం ప్రపంచం ముందు నవ్వుల పాలైంది. విపత్తు తీవ్రతను తక్కువగా అంచనా వేసి, ప్రజల ప్రాణాలను పరిహాసం చేసిన దేశాధినేతల్లో అప్పటి, ఇప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఉన్నాడు. ఘోర విపత్తు సమయంలోనూ ఆరోపణలూ అత్యోక్తులతో కాలహరణం చేయడం మన పాలకుల దగ్గరా కనపడింది. ప్రమాద తీవ్రతను, మరణాలను దాచిపెట్టటానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. దేశంలో దాదాపు 4 లక్షల 74 వేల మంది మరణించారని మోడీ ప్రభుత్వం ప్రకటిస్తే- భారతదేశంలో మరణాల సంఖ్య 47 లక్షల వరకూ ఉందని డబ్ల్యుహెచ్‌ఒ వెల్లడించింది. విపత్తు వేళ దాపరికమూ, గొప్పల వ్యాఖ్యానమూ కొనసాగిస్తే- అవసరమైన చర్యలు చేపట్టడం సాధ్యం కాకుండాపోతుందని కోవిడ్ అనుభవం తేటతెల్లం చేసింది. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీ, పంపిణీ విషయాల్లో సామ్రాజ్యవాద దేశాలు లాభాల దృష్టితో వ్యవహరించాయి. చిన్న దేశమైన సోషలిస్టు క్యూబా అందుకు భిన్నంగా వ్యాక్సిన్‌ను, తమ వైద్య బృందాల సేవలనూ పలు దేశాలకు నేరుగా అందించింది. శాస్త్రవేత్తలు, వైద్యులు, నర్సులు, పారిశుధ్య కార్మికులు తదితరుల నిరంతర కృషితోనూ, సేవలతోనూ ప్రపంచం విజయవంతంగా కోవిడ్ మహమ్మారిని తిప్పికొట్టింది. వైద్య వైజ్ఞానిక రంగం ఇలాంటి విపత్తులను ఎదుర్కొని, పైచేయి సాధిస్తుందని మరోసారి రుజువైంది. వ్యవస్థలను, కుటుంబాలను కోవిడ్ అనేక విధాల నష్టపరిచినా చిట్టచివరకు దానినుంచి బయటపడి ముందుకు సాగటం మానవ సమాజ సమిష్టి విజయం. అయితే, ఇలాంటి ఘోర ఆరోగ్య విపత్తు నుంచి దేశాలూ ప్రభుత్వాలూ ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలి. వ్యవస్థలు కార్పొరేటు శక్తుల చేతుల్లో ఉండడం, స్వార్థం, బాధ్యతారాహిత్యం, పర్యావరణ హననం వంటివి విపత్తుల వేళ కష్టాలను మరింత పెంచుతాయని గ్రహించాలి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ఆదుకునేది, అస్త్రశస్త్రాలను అందించేది వైజ్ఞానిక శాస్త్రం, శాస్త్రీయమైన సమిష్టి ఆచరణ తప్ప- గతాలూ, వాటి గొప్పతనాలూ కానేకాదని ఒప్పుకోవాలి. మనదేశంలోనూ విద్యా వైద్య వైజ్ఞానిక రంగాల్లో పరిశోధనలు పెంచి, ఆయా వ్యవస్థలను మెరుగుపర్చటానికి తగిన నిధుల కేటాయింపు జరగటం లేదు. విపత్తులు విరుచుకుపడ్డప్పుడు హడావిడి పడడం కాదుబీ అవి తలెత్తకుండా చూడడం, తారసపడితే తగు రీతిలో ఎదుర్కోవటం మన కర్తవ్యంగా ఉండాలి. ఇదే విపత్తుల నుంచి విజ్ఞులు నేర్వాల్సిన పాఠం!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## జనసేన విజయకేతనం

అగాధాలున్నా.. ఇళ్లేమో దూరమైనా... చేతిలో దీపం లేకపోయినా గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని గనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014లో జనసేన స్థాపించా. ఓటమి భయం లేదు కాబట్టి 2019లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం.. నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీ పార్టీని నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు.. తొడలు కొట్టారు.. ఆడపడుచులను అవమానించారు..ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే గొంతెత్తితే వారిపై కేసులు పెట్టారు.. జైల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో బం?ధించారు. టీడీపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు రోడ్డు మీదకు రావాలంటేనే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిని తిట్టని తిట్టు లేదు. పాల్జేయని అవమానం లేదు.. చేయని కుట్ర లేదు.. వేయని కుతంత్రం లేదు' అని అన్నారు. దేశం కోసం చనిపోవడానికి సంసిద్ధంగా ఉన్నాననన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**నాపై రాతలు :** పవన్ కల్యాణ్ అవసరాలకు ఎలా పడితే అలా మార్చేస్తారని.. లెఫ్ట్, రైట్, సెంటర్ అంటూ మారిపోతున్నారని ఓ హిందీ పత్రికలో ప్రచురించారు. నేను చేగువేరాను ప్రేమిస్తా.. నారాయణగురును గౌరవిస్తా. నేను ఎలా పడితే అలా మార్చేస్తే ఏడు సినిమాలతో సూపర్ స్టార్ అవుతానా? 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాను. అప్పుడు చేగువేరా, జయప్రకాశ్ నారాయణ, బాలగంగాధర్ తిలక్, మదర్ థెరిస్సా, భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నేను కాలేజీలు, యూనివర్సిటీలకు వెళ్లలేదు. కానీ జ్ఞానాన్ని సముపార్జించడాన్ని చిన్నప్పటి నుంచీ ఆపలేదు. నిత్యం నేర్చుకుంటూనే ఉన్నాను. చరిత్ర, సంస్కృతి, విదేశీ వ్యవహారాలు, ఫిలాసఫీ, సామాజిక, చారిత్రక, రాజకీయ అవగాహన లేకుండా ఎందుకు పార్టీ పెడతాను? దేశ విభజన, తిరుగుబాటు, విప్లవవీరుల గురించి చదవకుండా, అర్థం చేసుకోకుండా పార్టీ పెట్టేస్తామా? వీటి కోసం ప్రత్యేకంగా తెల్లగెడ్డం. సామాన్యుడికి అర్థం కాని లిటరేచర్‌తో మాట్లాడాలా?

**మీరే నా బంధం.. అనుబంధం :** మీరే నా బంధం.. అనుబంధం, జనసేనాని రక్తసంబంధం.. మనందరికి కీలక కర్తవ్యం ఉంది. రాజకీయ ప్రస్థానంలో అలుపెరిగిన పోరాటం చేసిన తర్వాత లభించిన చరిత్రాత్మక విజయం ఇది. ఈ విజయం పసిబిడ్డ లాంటిది. ఈ బిడ్డను మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. బాధ్యతతో కాపాడుకోవాలి. అలా కాపాడుకోగలిగితే అదే పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. ఈ బిడ్డను మనందరం కంటికి రెప్పలా కాపాడుకోవాలి. జనసేన సైనికులూ.. మీరు జాగ్రత్తగా, బాగుంటే మేమూ బాగుంటాం. మీరే మమ్మల్ని కూడా క్రమశిక్షణలో పెట్టాలి.

**దాశరథి మాటల బలం :** భరత భూమి నేర్పిందో.. ప్రజా కోర్టు నేర్పిందో.. నిజమేమిటో కానీ ఒంటి చేత్తో శత్రువుపై దుమికే శక్తి ఉంది.. అని చెప్పిన దాశరథి కృష్ణమాచార్య మాట బలం తెలంగాణకే కాదు.. నెల్లూరులో చదువుకున్న నాకు కూడా ఉంది. అందుకే అలా జనసేన స్థలం తెలంగాణ అయింది. కర్మ స్థలం ఆంధ్రా అయింది. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా. తిరుగుబాటు జెండా పట్టిస్తా.. దుష్టపాలన నుంచి విముక్తి కల్పిస్తా అన్న కృష్ణమాచార్య మాటలు.. నాకే కాదు.. మబ్బుల్లో పరుగెత్తే పిడుగులు. వేట కోసం బయటకు వచ్చిన కొదమ సింహాల్లాంటి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా ఊతం ఇచ్చాయి. ఊతమివ్వడం వల్లనే 2024 ఎన్నికల్లో దాష్టీక ప్రభుత్వాన్ని దించి. ఎన్డీయేని గెలిపించారు. అందుకే మీ అందరికీ గుండెల లోతుల్లో నుంచి ధన్యవాదాలు. కోటి దివిటీల కాంతి జ్యోతి తెలంగాణకు కరెంటు షాక్ తగిలి చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి దయ.. తెలంగాణ అన్నదమ్ముల దీవెన నాకు పునర్జన్మనిచ్చింది.అలాంటి తెలంగాణ తల్లికి వందనాలు.

**గద్దర్ నాకు అన్న :** బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండిలో పోతావు కొడుకో.. నైజాము సర్కరోడా. అని గాలికి గజ్జె కట్టి చేత కర్ర పట్టి.. ఆటనే, పాటనే ఆయధంగా మరిలిచిన వాడు యువత గుండెల్లోపోరాట స్ఫూర్తి నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తంబి అని అప్యాయంగా పలకరించే. మన మధ్య లేని నా అన్న నా గద్దరన్న నేల నుంచి వచ్చిన నా తెలంగాణ జనసైనికులు, నాయకులు, వీరమహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

**ఈ హెూలీ యాదృచ్ఛికం కాదు :** కొణతాల రామకృష్ణ చెప్పినట్లు హెూలీ పండుగ. హెూలీ అంటే రంగులు, ఉత్సాహం, మైత్రిని పంచే పండుగ. చెడుపోయింది మంచి వచ్చిందని రంగులు జల్లుకునే పండుగ. మన జయకేతనం ఎగరవేసిన రోజునే హెూలీ రావడం యాదృచ్ఛికం కాదు.. భగవంతుడి నిర్ణయం. అందుకే దేశ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు. జయకేతన సభకు తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, ఒడిశా నుంచీ వచ్చారు. నా సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి 400 మందికిపైగా చనిపోయారు. వారి గౌరవం కోసం సినిమాల గురించి ఈ సభలో మాట్లాడకూడదు. జనసైనికులూ నా మాట వినండి. నా మాట వినకపోవడం వల్ల 151 సీట్లు వచ్చిన పార్టీ ఓడిపోయింది.

**భగవంతుడి మాయ :** పాలిటిక్స్ చేస్తానని, సినిమాల్లోకి వస్తానని ఎవరూ ఊహించలేదు. నేనూ ఊహించలేదు. తొలిప్రేమ సినిమా హిట్ తర్వాత ఒక రోజు నేను, ఆనంద్‌సాయి, మరో మిత్రుడితో కలిసి సెకండ్ షో సినిమాకి వెళ్లి.. ఇంటికి వచ్చేసరికి మా నాన్న ఇంటి బయట నా కోసం ఎదురుచూస్తున్నారు. ఆలస్యంగా వచ్చానని తిట్టారు. అప్పటికే మూడు సినిమాలు హిట్ అయ్యాయి.. తొలిప్రేమ విజయవంతంగా నడుస్తోంది.. ఇంకా నన్ను చిన్నపిల్లవాడిలా చూస్తే ఎలా అని అడిగాను. ఆ తర్వాత మరీ ఎక్కువగా తిట్టారు.

**సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు :** 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. కలిసి పోరాటం చేశాం. కష్టాలు ఉన్నప్పుడు చేయి అందించాం. అది గుర్తుపెట్టుకుని డిప్యూటీ సీఎంగా కలిసి ఒక వ్యక్తితో బలంగా ప్రయాణం చేస్తున్నాను. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు, హైటెక్ సిటీకి రూపకల్పన చేసిన దార్శనికుడు, క్లెమోర్ మైన్స్‌తో పేల్చేస్తే.. తర్వాతి రోజు చొక్కా దులుకుని వచ్చి డ్యూటీలో చేరిన బలమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆయనకు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు.

**సనాతన ధర్మంపై సర్టిఫికెట్ అక్కర్లేదు :** సనాతన ధర్మం నా రక్తంలో ఉంది. 14 ఏళ్ల నుంచి దీక్షలు చేస్తున్నాను. అయ్యప్పస్వామి దీక్షా చేశాను. సనాతన ధర్మంపై నాకు సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. 219 దేవాలయాలను అపవిత్రం చేస్తే.. అంతర్వేది రథాన్ని కాల్చేస్తే.. రాముల వారి విగ్రహం నుంచి శిరసును వేరే చేస్తే ఎందుకు బయటకు రాలేదంటున్నారు. కానీ ఆ రోజే స్పందించాను. మా నాన్న 20 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు.. తర్వాత రామభక్తుడు అయిపోయారు. మా ఇంట్లో నిత్యం రామనామం జపించేవారు. రాముడి విగ్రహం తల నరికేస్తే కోపం రాకూడదంటే ఎలా..? మహ్మద్ ప్రవక్తను దూషించి బతకగలరా..? ఏసుక్రీస్తు, మేరీమాతను అనగలరా..? పార్వతీదేవిని మాత్రం ఇష్టారాజ్యాంగా తిడతారు. నోరు మూసుకుని కూర్చోవాలా..? ఆ జనరేషన్ పోయింది. తప్పును తప్పుగానే చెబుతాను. 15 నిమిషాలు పోలీసులు కళ్లు మూసుకుంటే హిందువులకు తామంటే ఏమిటో చూపిస్తామంటూ ఓల్డ్ సిటీలో నాయకులు అంటే తప్పు పట్టకూడదా..? అల్లాను ద్వేషించమని సనాతన ధర్మం మాకు చెప్పలేదు. కుహనా సెక్యులర్‌వాదుల వల్ల ఇలా అవుతోంది. అన్ని మతాలకు శిక్ష ఒక్కటే ఉండాలి. గుజరాత్‌లో ముస్లింలు చనిపోతే.. దానికి దారి తీసిన పరిస్థితుల గురించి ఆలోచించాలి. గోద్రా మారణహోమం ఎందుకు జరిగిందని ఆలోచిస్తే.. రామభజన చేసినందుకు రైలును తగులబెట్టారు. రెండూ తప్పే.

**అన్నీ దేశ భాషలే కదా! :** ప్రస్తుతం భాష, సంస్కృతినీ తిడుతున్నారు. హిందీని రుద్దుతున్నారంటా హడావుడి చేస్తున్నారు. అన్నీ దేశ భాషలే కదా! తమిళనాడులో హిందీ వద్దని అంటున్నారు. అలాగైతే తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి. బహుభాషలే దేశానికి మంచిది. నార్త్, సౌత్ విభజన, కుల గణన, డీలిమిటేషన్, త్రిభాషా ఫార్ములా గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. ఆంధ్రాను విభజిస్తే దేశంలో ఉండమని చాలా మంది అప్పుడన్నారు. దేశాన్ని కట్ చేయడానికి ఇండియా కేకు ముక్కా? ఇండియా అంటే.. ఉత్తర భారతదేశం హిమాలయాల్లో పరమశివుడున్న కైలాసం దగ్గర నుంచి దక్షిణ భారతంలో మురుగన్ నివాసం వరకు. దేశాన్ని విడగొట్టే ధైర్యం, సాహసం ఎవరికైనా ఉందని నేను అనుకోను. రాజకీయ వైరుధ్యాలతో దేశాన్ని ముక్కలు చేయవద్దు. డీలిమిటేషన్‌పై చర్చ పెట్టండి. అంతేగానీ రూపీ సింబల్ మార్చేస్తాం. నా భాషలో పెడతానంటే! ఏ రాష్ట్రం వాళ్లు అలా అనుకుంటే ఎలా..? వివేకం, ఆలోచన ఉండాలి. విధ్వంసం చేయడం చాలా సులువు.. నిర్మాణం చాలా కష్టం. తమిళనాడులో చదువుతున్న సమయంలో నేనూ వివక్షకు గురయ్యాను. గోల్టి అని నన్ను పిలిచేవారు. గోల్టి అంటే తెలుగుకు రివర్స్ అని మా మాస్టర్ చెప్పారు.

**బలమైన నాయకత్వం అవసరం :** అల్లరి చిల్లరిగా ఉండే వారు నాకు అవసరం లేదు. నిలకడగా ఉండే వారే నా సైన్యం. డిప్యూటీ సీఎం అయ్యాక.. పుస్తకాల బరువుతో వీపు వంగిపోతున్న పిల్ల వాడికి ఆ బరువు తగ్గిస్తే ధన్యుడిని అనుకునేవాడిని. చుక్క నీటి కోసం ఏడ్చే గిరిజనులకు ఒక్క బిందెడు మంచి నీరు ఇస్తే బాగుంటుందనుకునేవాడిని. డోలీ మోతలతో ఇబ్బందులు పడే కొండ ప్రాంతాల్లో ఒక రోడ్డు వేయించగలమా అని అనుకునేవాడిని. మీ అందరి దయ, పట్టుదలతో నాలుగు వేల పైచిలుకు కిలోమీటర్ల రోడ్లు వేయించగలిగాం. రూ.2,500 కోట్లకు పైగా ఖర్చు చేసి రోడ్లు వేశాం. అనుకుంటే ఎంతైనా చేయగలం. నాకు ఈజీగా, గోల చేసే వ్యక్తులు వద్దు.. దేశం కోసం నిలబడే, చీల్చి చెండాడే యువత కావాలి. పాకిస్థాన్ విభజన ఎందుకు ఆపలేపోయారంటే యువరక్తాన్ని తయారుచేయలేకపోయామని సర్దార్ పటేల్ చెప్పారు. నేను వికసిత్ భారత్ ను నిర్మించగలిగే యువత నాయకత్వాన్ని ఆలోచిస్తున్నాను. ఊరికి వంద మంది నేతలను జాతీయ స్థాయికి పంపించడమే నా లక్ష్యం.. 2047కి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండాలి. దేశాన్ని, సమాజాన్ని నడిపే నేతలు మీలో నుంచి పుట్టాలి. ఏపీ, తెలంగాణ నుంచి దేశాన్ని ప్రభావితం చేసే వంద మంది యువ నాయకులను తయారుచేయాలి. దానికి పని చేద్దాం. సరైన నాయకుడు లేకపోతే చిల్లర, పనికిమాలిన వేషాలు వేస్తారు. వైసీపీ వాళ్లు మళ్లీ వచ్చారంటే తప్పు మనది. బలహీనత మనది అవుతుంది.

**సైద్ధాంతిక బలం ఉండాలి :** రాజకీయాల్లో సైద్ధాంతిక బలం ఉండాలి. పదవి, అధికారం కోసం గూండాలను వాడుకుంటారు.. మర్డర్లు చేయిస్తారు. వేల కోట్లు దోచేస్తారు. కులాలను కెలికేస్తారు.. విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా లాభపడడం మరో పద్ధతి. కోడికత్తి దాడి లాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక రాజకీయాలు ఎంచుకున్నాను. నాకు ఊహ తెలిసినప్పటి నుంచీ అలాగే జీవించాను. నేను మార్పు కోసం వచ్చాను.. ఓట్ల కోసం కాదు. బాధ్యతగా లేకుండా ఇంత దూరంగా రాగలమా..? 151 సీట్లు ఉన్న పార్టీని 11 సీట్లకు రానివ్వగలిగాం. గెలిచిన మన ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురి చేశారు. అప్పుడే చాలా మంది నన్ను ప్రధాని మోదీకి చెప్పండని అన్నారు. ప్రజల్ని కాపాడడానికి వచ్చానని, నన్ను కాపాడాలని ఎవరినీ అడగనంటూ తిరస్కరించాను. ఇది నా పోరాటం.. నా నేల, నా మీద చేయి వేయమని చెప్పండి నేనేమిటో చెబుతా. ఎవరో వస్తారని ఎప్పుడూ ఏదీ చేయను. ఎంత నిలబడగలనో అంతే నిలబడతాను. ఆలోచించి అడుగు వేస్తాను.. నన్ను బూతులు తిట్టి, వాటిపై డిబేట్లు పెట్టారు. అప్పుడు నేను, నా జీవితం తప్ప వీరికేమీ లేవా అనుకునేవాడిని. ఒకరింట్లో ఆస్తి తగాదాలు, అన్నా చెల్లెళ్ల ఆస్తి గొడవతో రాష్ట్రానికి ఏం సంబంధం? వీరికి ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయని ఆలోచించాలి. పవన్ ఒక్కడికే కోపం వస్తే ఇంత జరిగింది. ఇన్ని లక్షల మందికి కోపం వస్తే ఏం జరుగుతుందో చూడండి. సమాజంలో అన్యాయం మీద ప్రతి ఒక్కరికి కోపం రావాలి.

**తండ్రి సీఎం అయి ఉండాలా..? :** పార్టీ పెట్టాలంటే తండ్రి ముఖ్యమంత్రి అయి ఉండాలా..? మామయ్య కేంద్ర మంత్రి అయి ఉండాలా..? బాబాయిని చంపించాలా..? ఇలా చేయాలని ఎక్కడా రాసి లేదు. దశాబ్దం పాటు పార్టీని మోయాలంటే ఎన్ని తిట్లు తినాలి.. అవమానాలు భరించాలి..? నలగాలి.. జ్వలించుకుపోవాలి.. ఎన్ని పోగొట్టుకోవాలి..? వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకూ అన్ని పోగొట్టుకుని వచ్చాను. వీటన్నింటికి జయకేతనం నాకు గొప్ప ఆనందాన్ని అందించింది. నేను మార్షల్ ఆర్ట్స్ చేసే సమయంలో రాళ్లు గుండెలపై పెట్టుకుని పగులకొట్టించుకునేవాడిని.. ముగ్గురు పిల్లలను ఎత్తుకుని పరుగెత్తేవాడిని. ఇప్పుడు నా చిన్న కొడుకును కూడా ఎత్తుకోలేనంతా బలహీనపడిపోయాను. అయినా మీ అందరి ఆశీస్సులతో మళ్లీ బలం తెచ్చుకుంటాను.

## పథకాల్లో వివక్ష ఉండదు

అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మాట చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని తాను చెప్పినట్లుగా ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిని తిప్పికొట్టాలని టీడీపీ శ్రేణులకు పిలుపిచ్చారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని, పార్టీలకతీతంగా పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆయన శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు వేరు.. రాజకీయపరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరి చేరనివ్వొద్దని మరోసారి తేల్చిచెప్పారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాల్లో తప్పనిసరిగా పర్యటించాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత వారే తీసుకోవాలన్నారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంటులో తమ తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని.. ఈ బాధ్యతను ప్రజాప్రతినిధులే తీసుకోవాలన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

## రాజకీయాలకు ప్రతీక

కొనసాగుతున్న జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధినేత పవన్ కల్యాణ్‌కు, పార్టీ నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ఎక్స్‌లో స్పందిస్తూ... 'అన్న పవన్ కల్యాణ్‌కు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు. రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనసేన కృషి శ్లాఘనీయం. రాష్ట్రాన్ని సుసంపన్నం చేస్తూ, ప్రగతి దిశగా నడిపించడంలో, అందరికీ మెరుగైన భవిష్యత్ ఇవ్వడంలో వారి కృషి నిస్సందేహమైనది' అని పేర్కొన్నారు.

## దేశానికి ఉపయోగపడేలా పవన్ ఎదగాలి

పవన్ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచారని చెప్పారు. 2019 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత భవిష్యత్తు లేదని కొందరు ఎద్దేవా చేసినా తొలుత భవన నిర్మాణ కార్మికుల తరఫున, గత ప్రభుత్వంతో బాధలు పడిన ప్రతి ఒక్కరికీ పవన్ అండగా నిలిచారని తెలిపారు. జనసేన తన 12ఏళ్ల ప్రస్థానంలో విలువలతో కూడిన రాజకీయం చేసిందని, వై నాట్ 175 అన్న మూర?పు నాయకులకు బుద్ధి చెప్పిందన్నారు. రాజధాని రైతులు ఆందోళన చెందినప్పుడు వారికి అండగా నిలిచింది పవన్ అని గుర్తుచేశారు. ప్రజలు, సామాన్యుల పక్షాన జనసేన పార్టీ నిలబడిందని తెలిపారు. కూటమి నాయకులతో పిఠాపురం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో జనసేన సమావేశాలు పెట్టుకోవాలంటే చుక్కలు చూపించారని, సమావేశానికి కేవలం 12గంటలు ముందుగా అనుమతులు ఇచ్చి, పలు అంక్షలు పెట్టారని తెలిపారు.

## హ్యాపీగా నిద్రపోవచ్చు!

'సినిమాల్లో హస్య నటులు కూడా జగన్ అంత గొప్పగా మాట్లాడలేరు.. ఆయన చెబుతున్న మాటలు హాస్యగాళ్లను మించిపోయి ఉన్నాయి' అని జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబు అన్నారు. శుక్రవారం చిత్రాడ శివారులో జరిగిన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడారు. అధికారం కోల్పోయిన జగన్ ఇప్పటికీ నిద్ర లేవ లేదు.. ఇంకా నిద్రలోనే కలవరిస్తున్నారని అన్నారు.. కళ్లు తెరిచి చూసేలోగా తొమ్మిది నెలలు అయిపోయాయని.. ఇంకోసారి కళ్లు మూస్తే మొత్తం ఐదేళ్లూ అయిపోతాయని, ఆ తర్వాత అధికారం తనదేనని జగన్ చెప్పే మాటలు ఏ హాస్యగాడూ చెప్పలేరన్నారు. అందుకే జగన్ నిద్రలోనే ఉండాలని, ఇంకో ఇరవై ఏళ్ల తర్వాత బయటకు రావాలని.. అప్పటివరకు తాము డిస్టర్బ్ చేయబోమని, హ్యాపీగా పడుకోవాలని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ చొరవతో కూటమి ఏర్పడిందని, ఎన్నికల్లో 164 సీట్లు సాధించేలా పవన్ కష్టపడ్డారని అన్నారు.

## అంతా గ్రహాల ప్రభావమే !

ఒక ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 1995 లో ఎంటీఆర్ కి వెన్నుపోటు జరిగింది అన్న దాని గురించి చెబుతూ అంతా గ్రహాల ప్రభావమే అని చెప్పుకొచ్చారు. ఒక్కసారి వెనక్కి వెళ్ళి ఇవన్నీ తలచుకుంటే అంత పెద్ద బిగ్ ఫిగర్ ని అధికారంలో నుంచి దించేయడానికి తమ వల్ల అవుతుందా అని అన్నారు. అయితే గ్రహాల ప్రతికూలత వల్లనే అలా జరిగిందని అన్నారు. 1995 ఆగస్టు నెలలో ఎన్టీఆర్ కి పదవీగండం ఉందని ఒక జ్యోతిష్కుడు అప్పట్లో ముందే చెప్పారని దగ్గుబాటి గుర్తు చేశారు. ఆ విషయాన్ని ఆ పుస్తకాన్ని కూడా తాను ఎన్టీఆర్ కి అందచేశాను అని అన్నారు. అదే సమయంలో సహకార సంఘ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థికి వ్యతిరేకగా కరీం నగర్ లో కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు ఓటు చేశారని ఎన్టీఆర్ వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - పన్నుకు పన్ను.. ట్రెండింగ్ లో బాయ్ కాట్ అమెరికా.. అలా ఆగస్టు సంక్షోభం మొదలైంది అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ నాడు ఆ నిర్ణయం తీసుకోకపోయి ఉంటే వేరేగా ఉండేదని అన్నారు. అంతా గ్రహాల ప్రభావం అని చెప్పారు.

## కిరణ్ కుమార్ రెడ్డి మీద రాములమ్మ

కాదు ఆయన లాస్ట్ బాల్ అంటూ వేసిన పొలిటికల్ స్ట్రాటజీ అలాగే ఆయన సమైక్యాంధ్రా పేరుతో పార్టీని పెట్టడం ఇవన్నీ కూడా ఆయన యాంటీ తెలంగాణా లీడర్ అని ఎస్టాబ్లిష్ చేశాయి. ఇక సమైక్యవాదిగా తనను తాను చిత్రీకరించుకున్నా ఆ ఇమేజ్ ఏదీ కిరణ్ కి రాజకీయంగా మైలేజ్ తీసుకుని రాలేదు. అదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా గత పదేళ్ళలో అందుకున్న పదవులూ లేవు. కానీ తెలంగాణావా దులు మాత్రం ఆయనను అలాగే చూస్తున్నారు. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పదవిని అందుకున్న రాములమ్మ అలియాస్ విజయశాంతి ప్రెస్ మీట్ పెట్టి మరీ నల్లారి వారి మీద నిప్పులు చెరిగారు. బీజేపీ నుంచి ఎందుకు బయటకు వచ్చేశారు అన్న ప్రశ్నకు ఆమె బదులిస్తూ కిరణ్ కుమార్ రెడ్డితో స్టేజ్ పంచుకోలేక అని జవాబు ఇచ్చారు. అంతే కాదు ఆయన తెలంగాణా వ్యతిరేకి అని ఘాటైన విమర్శలు చేశారు. తెలంగాణాకు ఒక్క పైసాని ఇవ్వను ఏమి పీక్కుంటారో పీక్కోండి అని అన్నారు కిరణ్ అని ఫ్లాష్ బ్యాక్ గురించి చెప్పారు. ఆయనను బీజేపీలోకి తెచ్చారు. కిషన్ రెడ్డి స్నేహితుడు కిరణ్ కుమార్ రెడ్డి అని ఆమె అన్నారు. అందుకే తాను బీజేపీ నుంచి వెళ్ళిపోయానని అన్నారు.

## అతివకు అందలం!

అందించారు. డ్వాక్రా మహిళలకు మెప్మా, స్త్రీనిధి ద్వారా రూ.వేల కోట్ల రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా అందిస్తున్నారు. గణాంకాల ప్రకారం మహిళా లబ్ధిదారులు అత్యధికంగా ఉన్న జిల్లాల్లో శ్రీసత్యసాయి (1,14,758 మంది), కాకినాడ (1,05,454 మంది) టాప్‌లో నిలిచాయి. అతి తక్కువ మహిళా లబ్ధిదారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా (8,923 మంది), పార్వతీపురం మన్యం జిల్లా (11,520 మంది) చివరి స్థానాల్లో ఉన్నాయి. కర్నూలు, కృష్ణా, అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాల్లో పూర్తిస్థాయిలో, ప్రభుత్వ లక్ష్యం కంటే ఎక్కువ సంఖ్యలోనే మహిళలకు ప్రయోజనాలు అందుతున్నాయి. మిగిలిన జిల్లాల్లో లక్ష్యంలో 80 శాతం నుంచి 99 శాతం వరకు ప్రయోజనాలు అందిస్తున్నారు. ఈ జిల్లాల్లోనూ లబ్ధిదారుల సంఖ్యను 100 శాతానికి చేరేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మరోవైపు మే నెలలో అమలు చేయనున్న తల్లికి వందనం పథకం కోసం తాజా బడ్జెట్‌లో రూ.9,407కోట్లు కేటాయించారు. దీనివల్ల మరింతమంది మహిళలకు సంక్షేమ ప్రయోజనాలు దక్కనున్నాయి. ఇవికాకుండా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు స్వయంఉపాధి కల్పించేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నారు. కుట్టుపనిలో 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఇటీవల 175 నియోజకవర్గాల నుంచి 1,02,832 మంది మహిళలను ఎంపిక చేశారు.

## అమరావతికి ప్రధాని మోదీ!

కార్యక్రమ పర్యటనకు మోదీ తప్పకుండా వస్తారని చెబుతున్నారు. అయితే, ఇంతవరకు ఎవరూ ధ్రువీకరించలేదు. విభజన తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చాక 2015, అక్టోబరు 22న అమరావతి పనులకు మోదీ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ, శాసనమండలి, డీజీపీ కార్యాలయాలను ప్రభుత్వం పూర్తిచేసింది. అయితే, వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి విధ్వంసం జరగడమే కాకుండా, రాజధానిని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది.

## లీలావతి ఆస్పత్రిలో క్షుద్ర పూజలు

మెంట్ డైరెక్టరేట్, బాంద్రా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు దాఖలు చేసినట్లు పీటీఐ నివేదించింది. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది. ఇదే సమయంలో.. ఆస్పత్రి ఆవరణలో క్షుద్ర పూజలు నిర్వహించబడిందని కూడా ట్రస్ట్ ఆరోపిస్తోంది. ఆస్పత్రిలోని ఆర్థిక రికార్డుల ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పీటీఐ వార్తాసంస్థ నివేదిక ప్రకారం... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ మాజీ ట్రస్టీలపై పలు ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేసింది!

ఈ సందర్భంగా స్పందించిన ఎల్.కే.ఎం.ఎం.టీ. పర్మనెంట్ రెసిడెంట్ ట్రస్టీ ప్రశాంత్ మొహతా... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు తాము ఫిర్యాదులు దాఖలు చేశామని.. అవి ఎఫ్.ఐ.ఆర్.లుగా మారాయని.. మాజీ ట్రస్టీలు, ఇతర సంబంధిత వ్యక్తులపై మూడు కంటే ఎక్కువ ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేయబడ్డాయని తెలిపారు. ఇదే సమయంలో.. తాము నిర్వహించిన ఆడిట్ లో అక్రమ ట్రస్టీల బృందం రూ.1,500 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా వెల్లడైందని.. ఈ డబ్బును మాజీ ట్రస్టీలు స్వాహా చేశారని.. వీరిలో ఎక్కువ మంది ఎన్నారైలు, దుబాయ్, బెల్జియం నివాసితులు ఉన్నారని మొహతా ఆరోపించారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేయాలని మొహతా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ను అభ్యర్థించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. ఆస్పత్రి ప్రాంగణంలోని క్షుద్ర పూజలపైనా స్పందించిన ఆయన... అక్కడ వెంట్రుకలు, ఎముకలు, పుర్రెలతో ఏడు కంటే ఎక్కువ కలశాలు కనుగొన్నామని అన్నారు. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది!

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...








## మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

# కౌన్సిలర్‌గా కూడా పనికి రాడు

- జనసేన ఆవిర్భావ సభలో మంత్రి కందుల దుర్గేష్ - సామాన్యుడి కోసం ఎంతవరకైనా తెగించే తత్వం పవన్ సొంతమని వెల్లడించిన మంత్రి దుర్గేష్ - రాజకీయానికి కొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి జనసేనాని పవన్ కళ్యాణ్ - కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, రూపకల్పనకు కారకులు పవన్ కళ్యాణ్ - ప్రపంచ చరిత్రలోనే 100 శాతం స్ట్రైకింగ్ రేటు సాధించిన ఏకైక పార్టీ జనసేన - ఎత్తిన జెండాను దించకూడదన్న నిఖార్సైన వాదం, సమయస్ఫూర్తి, అంకితభావం, అలుపెరగని పోరాటాలు, సమయోచిత నిర్ణయాలు పవన్ లక్షణాలు - పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఏపీలో సువర్ణాధ్యాయం - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పేదవాడి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాలు ప్రారంభించి ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక ఒరవడిని సృష్టించిన గొప్పనాయకుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో అట్టహాసంగా నిర్వహించిన జనసేన 12వ ఆవిర్భావ జయకేతనం సభలో మంత్రి దుర్గేష్ కీలకోపన్యాసం చేశారు. తన ప్రసంగంతో ఆద్యంతం సభికులను అలరించారు. పదునైన మాటలతో పవన్ కళ్యాణ్ తో పాటు జనసైనికులను ఉత్తేజపరిచారు. జనసేన ప్రస్థానం, పవన్ కళ్యాణ్ ఎదిగిన తీరును స్పష్టంగా వివరించారు. అదే విధంగా గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ వ్యవహార శైలి, గత ప్రభుత్వ నేతల తీరును ఘాటుగా ఎండగట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాను శాసన సభ్యుడిగా, మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తుండటానికి కారణం పవన్ కళ్యాణ్ వాత్సల్యమని ఈ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజకీయాలనేవి నాయకుల అధికారం కోసం కావు సామాన్య ప్రజానీకాన్ని అందలం మీద కూర్చోబెట్టాలన్న ఆలోచనకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. 11 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా రాజకీయ పోరాటం చేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, కూటమి రూపకల్పనకు కీలకమైన వ్యక్తిగా ప్రపంచ చరిత్రలోనే తనకంటూ ప్రత్యేక ముద్ర ఏర్పరుచుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అభివర్ణించారు. రాజకీయానికి కొత్త నిర్వచనం చెప్పినటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని స్పష్టం చేశారు. తొలి నుండి అంకిత భావం ఉన్న వ్యక్తి, ఎత్తిన జెండాను దించకూడదన్న నిఖార్సైన వాదం, సమయోచిత నిర్ణయాలు,అలుపెరగని పోరాటాలు పవన్ ను రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో గొప్ప రాజకీయ నాయకుడిగా నిలబెట్టిన లక్షణాలని వివరించారు. 11 ఏళ్ల పాటు నిర్విరామంగా సాగిన ప్రయాణం, ఏనాడూ వెన్ను చూపని



వైనంతో కీలక అడుగులు వేసి ప్రజాక్షేత్రంలో పవన్ కళ్యాణ్ నిలబడ్డారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కేవలం ఒకే ఒక్క సీటు గెలిచిన సమయంలో తనతో పవన్ కళ్యాణ్ ఒక మాట అన్నారని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఓటమి అనేది తనను గంట మాత్రమే బాధపెట్టిందని, కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు జనసేన జెండాను నిలబెట్టాలన్నది తన లక్ష్యమన్నట్లు చెప్పి నేడు తన వెంట నడుస్తున్న జనసైనికులకు, ప్రజానీకానికి అండగా నిలిచారన్నారు. రాజకీయాల్లో 100 శాతం స్ట్రైకింగ్ రేట్, 21 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎంపీలతో నిలబెట్టిన అన్ని చోట్లా గెలిచి ప్రపంచ రికార్డును సాధించారన్నారు. ప్రపంచ చరిత్రలో ఇదే రికార్డు.. ఈ తరహా మరే పార్టీకి లేదన్నారు. అధికారంలోకి రాగానే విర్రవీగే ప్రభుత్వాలు చూశాం..నోటికొచ్చినట్లు మాట్లాడే దుర్మార్గులను చూశాం.. బూతులు తప్ప మరొకటి తెలియని నాయకులను చూశామని గత ప్రభుత్వ నేతల తీరును మంత్రి దుర్గేష్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మాటలతో విర్రవీగుతున్న వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు..జగన్ మోహన్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తండ్రి కాకపోయి ఉంటే జగన్ కౌన్సిలర్ గా కూడా పనికిరాడని ఎద్దేవా చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నా, నేడు అధికారపక్షంలో ఉన్నా మాట మీరలేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను నిర్వర్తిస్తున్న కీలక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల సత్ఫలితాలు ప్రజలకు చేరువ చేయాలని నిరంతరం తపన పడుతున్నారన్నారు. నేడు పవన్ కళ్యాణ్ అందించే దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ విజయాలను తెలుపుతూ ప్రపంచంలోనే ఉక్కుమనిషిగా పేరొందిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గ్రేట్ విజినరీగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పేదల కంట కన్నీరు రాకుండా చూసే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లురాష్ట్రాన్ని సువర్ణాధ్యాయంగా మలచడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ నాగబాబు, పార్లమెంట్,శాసన సభ, మండలి, కార్పొరేషన్ ఛైర్మన్ లు, డైరెక్టర్లు, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన జెండా రెపరెపలాడుతుండటానికి కారణమైన జనసైనికులు, వీర మహిళలు, ప్రవాసాంధ్రులకు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## వెదురుపాకలో పార్టీ జెండాను ఆవిష్కరించిన జన సైనికులు

- చిత్రాడకు బయలుదేరిన గ్రామ జనసేన పార్టీ నాయకులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో చెరువు సెంటర్ నందు జనసేన పార్టీ జెండాను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. గ్రామ జనసేన పార్టీ నాయకులు కొప్పిరెడ్డి తాతాజీ, అరుబోలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దాలపర్తి శ్రీనివాస్, మండల అధ్యక్షులు వల్లూరి సత్య ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులతో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అమజాల శ్రీను మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం చిత్రాడ నందు నిర్వహిస్తున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు గ్రామ జన సైనికులు తరలి వెళ్తున్నట్లు విలేకరులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చుక్క గోవిందు, నక్క రాజేష్, యనమదల మురళి, రావిశెట్టి చంద్రశేఖర్, సలాది ప్రసన్న కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరి చంటి రెడ్డి, వడ్డాది వెంకట కృష్ణంరాజు(పండు), కొవ్వూరి నాగిరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, కటారిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు పురస్కరించుకుని సీతారామ పురంలో మెగా క్రికెట్ టోర్నీని గురువారం తహశీల్దార్ పి.త్రినాథరావు ప్రారంభించారు. ముమ్మిడివరం, రామచంద్రపురం నియోజక వర్గాల నుంచి 36 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయని నిర్వాహకులు టేకుమూడి సత్యనారాయణ తెలిపారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ వరకు పోటీలు నిర్వహించనున్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు విరాళమిస్తా : జ్యోతుల శ్రీనివాసు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ ఈబిసి కాలనీ శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య సిద్ధి గణపతి స్వామి ఆలయం అభివృద్ధికి అవసరమైన మేరకు నిధులను తమ సాయిప్రియ సేవాసమితి సమితి తరఫున విరాళంగా సమకూరుస్తానని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హామీ ఇచ్చారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఎదురేగి వెళ్ళి జ్యోతుల శ్రీనివాసును ఆహ్వానించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయాన్ని మునుపటి కన్నా మిన్నగా మరింత బాగా అభివృద్ధి చేస్తున్న ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులను ప్రత్యేకంగా శ్రీనువాసు అభినందించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు ఆలయ కమిటి సభ్యులు, భక్తులతో మాట్లాడారు. ఈ ఐశ్వర్య సిద్ధి గణపతి ఆలయం బాగా ప్రాచుర్యం చెందినదని, ఈ ఆలయాన్ని కమిటీ అభివృద్ధి చేస్తున్న దానికి తదనుగుణంగా నేను కూడా దైవ, సామాజిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలను అందించే సత్సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాను అన్నారు. ఈ క్రమంలో ఈ ఆలయం అభివృద్ధికి కూడా నిధులు అవసరమైతే ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకొస్తే నేను తగు విధంగా విరాళం రూపంలో ఆర్ధిక సహకారం



అందిస్తానని ఆలయ కమిటీకి జ్యోతుల శ్రీనివాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు కాపారపు వెంకటరమణ, కొసిరెడ్డి ఆదినారాయణ, ఉంగరాల బాబురావు, కుర్రు శ్రీను, గారపాటి మాణిక్యం, ఉంగరాల నాగేశ్వరరావు, కుర్రు సత్యనారాయణ, సాన పద్దరాజు, ఉల్లిశెట్టి లచ్చయ్య, కాపారపు రాఘవ, కడప రాఘవ, గ్రామ జనసేన నాయకులు కొమ్మూరి కృష్ణ, కందా శ్రీను, మొగిలి శ్రీను, మేడిబోయిన సత్యనారాయణ, పోలం త్రిమూర్తులు, చేశెట్టి భద్రం, జ్యోతుల వాసు, కాపార వెంకటరమణ, మంతెన గణేష్,కొప్పుల చక్రధర్, జ్యోతుల గోపి, కోలా నాని తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 22 లోపు స్వయం ఉపాధి పథకాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఎల్పిఓ ఎంపీడీవో ఐ.రాజు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. 2024 - 25 ఏడాదికి గాను వెనుకబడిన తరగతులు ఆర్థికంగా వెనుకబడిన వివిధ సామాజిక వర్గాల వారికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో బి ఫార్మసీ, డి ఫార్మసీ విద్యార్హత ఉన్న యువత తో పాటుగా బట్టలు అల్లిక, కమ్మరి, కుమ్మరి, మేదర వంటి సామాజిక వర్గాల సంక్షేమం కోసం సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాపు సామాజిక వర్గం వారికి ఎం.ఎస్.ఎం.ఇ పథకం ద్వారా చిన్న పరిశ్రమలు స్థాపించుకొనుటకు సబ్సిడీ లోన్లు మంజూరు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అలాగే పైన తెలిపిన తరగతుల మహిళల అభ్యున్నతి కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు 18 నుంచి 50 ఏళ్ల లోపు వయసు వారికి, ఆధార్ కార్డు, మొబైల్, వైట్ రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు మీసేవ ద్వారా గాని, స్థానిక సచివాలయంలో గాని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమానాల నివృత్తి కోసం మండల పరిషత్ కార్యాలయంలో సాంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## 20 ఏళ్ల దాకా ఇలాగే నిద్రలో కలవరిస్తూ ఉండండి!

- వైసీపీపై నాగబాబు సెటైర్లు



**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జరుగుతున్న జనసేన జయకేతనం సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సభకు హాజరైన మెగా బ్రదర్, జనసేన పార్టీ నేత కొణిదెల నాగబాబు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై సెటైర్లు వేశారు. సినిమాలో కమిడియన్స్‌లా.. ఇక్కడ వైసీపీ వాళ్లు కామెడీ చేస్తున్నారని అన్నారు. ఇటీవలె కాళ్లు మూసుకుంటే 9 నెలల కాలం వెళ్లిపోయిందని, మరికొన్ని రోజులు కళ్లు ముసుకుంటే మిగిలిన టైమ్ అయిపోతుందని వైసీపీ నేత అంటున్నారని, మీరు అలాగే ఇంకో 20, 30 ఏళ్ల నిద్రపోతూ అప్పడప్పుడు కలవరిస్తూ ఉండండి, మిమ్మల్ని ఎవరూ డిస్టబ్ చేయరంటూ సెటైర్లు పేల్చారు. నాగబాబు మాట్లాడుతున్న సమయంలో సభ దద్దరిల్లిపోయింది. వైసీపీ పార్టీపై విమర్శలు చేస్తుంటే.. అంతా చప్పట్లతో నాగబాబుకు మద్దతు తెలిపారు. ఈ సభ ఈ రోజు 4 గంటలకు ప్రారంభమైంది. 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సభ వద్ద ఏకంగా 1,700 మంది పోలీసులతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే 70 సీసీ కెమెరాలు, 15 డ్రోన్లతో పర్యవేక్షణ 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు సభా ప్రాంగణంలో 15 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా హోలీ వేడుకలు




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలో హోలీ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ మాట్లాడుతూ హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని, హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అన్నారు. ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ, హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడు కోరికలను దహింపచేసుకొని, సమాజ హితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసుకోవాలంటూ, అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులంతా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరై మంచి ఫలితాలను సాధించి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వెలగతోడు గ్రామ సర్పంచ్ నలమామిడి కృప రాజు, గ్రామ పెద్దలు ఈదల వీరాస్వామి అన్నారు. వెలగతోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు విద్యాదాత ఈదల వీరాస్వామి గురువారం పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రెడ్డి సురేష్, వైస్ చైర్మన్ పిల్లిల్లి మమత, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వీరభద్రరావు, సఫీర్, ఏసు రాజు, సాయి పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామం బూడిదవారిపేట కు చెందిన తరివెల్ల నాగ శుభశ్రీ అనే మహిళ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. దానికి 10 లక్షలు వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలిపారు. వారికి గంగలకుర్రు హైస్కూల్‌లో 2006-2007 10వ తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు అందరూ కలిసి శుక్రవారం రూ.21000 ఆమెకు ఆర్థిక సహాయం అందజేశారు.



## ఎంపీఎస్‌లో హెూలీ సంబరాలు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట ఎంపీఎస్ స్కూల్లో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యా, క్రీడలతో పాటు తెలుగు సంస్కృతీ సంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించే ఎంపిఎస్ హెూలీ వేడుకలను విద్యార్థినీ విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ వేడుకగా నిర్వహించారు. భక్త ప్రహ్లాద చరిత్రలోని హెూలికా వృత్తాంతాన్ని, హెూలీ పండుగ యొక్క ప్రాధాన్యత ను విద్యార్థులకు ఉపాధ్యాయులు సవివరంగా తెలియజేసారు. ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నా రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్గనైజింగ్ సెక్రటరీగా దంగేటి

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా దంగేటే రామకృష్ణ నియమించినట్లు కోనసీమ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి, తెలిపారు దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తుల సంఘానికి రామచంద్రపురానికి చెందిన దంగేటి రామకృష్ణను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది, ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్ష దేవాదుల సూర్యనారాయణమూర్తికి,



జిల్లా అధ్యక్షులు అప్పారి శ్రీనివాస్,కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దంగేటి రామకృష్ణ మాట్లాడుతూ కార్పెంటర్ సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తానని,జిల్లాలో పూర్తిస్థాయి సంఘ కమిటీలకు పూర్తి న్యాయం చేస్తానని,నాకు ఇచ్చిన ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవికి పూర్తి న్యాయం చేకూరుస్తానని తెలిపారు. ఈ పదవి రావడం పట్ల కొనుకు వెంకటేశ్వర రావు, పితాని బేబీరావు,తల్లోజు మల్లేశ్వరరావు, యండమూరి శ్రీనివాస్, అభినందనలు తెలిపారు.

# పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రమాదం

## - మండపేట బోగిళ్ళ యింట విషాదం - ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండపేట రావులపేట కు చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనతో మండపేట లో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొంది. ఈ




ప్రమాదంలో కారులో మండపేట రావులపేట కు చెందిన బొగిళ్ళ పాపారావు కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. పాపారావు కుమార్డు బోగిళ్ళ వెంకటసత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమారై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేట వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఉమ్మడి రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు దివంగత బోగిళ్ల విశ్వనాథం యింట తీవ్ర విషాదం నెలకొంది. విశ్వనాథం కుమార్డు బోగిళ్ల పాపారావు తనయుడు, కోడలు, మనవరాలు ఈ ప్రమాదంలో మృతి చెందారు. విశ్వనాథ అల్లుడు పాలచర్ల బాబ్జీ కుమార్తె ఉప్పలూరి రమ్య, అల్లుడు లు ఇటీవలే అమెరికా నుండి హైదారాబాద్ విచ్చేశారు. తన మేనత్త కుమార్తె ను తన కారులో మండపేట తీసుకొని వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# అధికారుల సూచనలతో అధిక దిగుబడులు



**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్:** ఇండిక్ యాప్ పొలంబడిలో 14 వారాలు క్రమం తప్పకుండా రైతులు అధికారులు చెప్పిన సూచనలు పాటించి అధిక దిగుబడులు తక్కువ ఖర్చుతో పొందాలని వ్యవసాయ శాఖ జెడి ఎం.విజరు కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని నవర గ్రామంలో వ్యవసాయ శాఖ ఎఓ ఇమిడిశెట్టి సత్య అధ్యక్షతన ఇండికా పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతివారం క్రమం తప్పకుండా పొలంబడి శిక్షణ తరగతులు హాజరై నూతన సాంకేతిక శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. పొలంబడిలో రబీ సీజన్లో 15 మంది రైతులతో ఆర్గానిక్ సర్టిఫికేషన్ రిజిస్ట్రేషన్ మళ్ళీ చేయించడం జరుగుతుందని, దీనివల్ల రైతు ఒక ఏడాది పాటు తను పండించిన ధాన్యాన్ని పూర్తిగా నాచురల్ ఫార్మింగ్‌లో వచ్చిన ధాన్యాన్ని బియ్యంగా చేసుకుని సొంతంగా అమ్ముకోవడానికి ఉపకరిస్తుందని తెలిపారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరు తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవర ఎఇఒ గుడివాడ నాగేశ్వరరావు, వెన్న వీరవెంకటసత్యనారాయణ, కేశవరపు సురేష్, పడాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది కొరత వల్ల పూర్తిస్థాయి సేవలందించలేకపోతున్నాం




**గండేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వల్ల ఖాతాదారులకు పూర్తిస్థాయి సేవలందించలేకపోతున్నామని, ఎస్బిఐ.ఎస్.యూఏసి జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ రాజ మహేంద్రవరం మాడ్యూల్ తుని రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్ శుక్రవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. తుని రీజియన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ ఎస్ యూఏసి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ, యునైటెడ్ ఫార్మ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ కామ్రేడ్ ఎల్. చంద్రశేఖర్, గౌరవ అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్. నరేంద్రకుమార్ మరియు రాజమహేంద్రవరం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. పాపారావు, ఏజిఎస్ కే శ్రీనివాసరావు, ఎజిఎస్ జెఎస్ చంద్రశేఖర్, తుని రీజియన్ అధ్యక్షులు ఎల్. విజయబాబు హాజరయ్యారు. ముందుగా ఆదిత్య ఆసుపత్రి నుంచి ముఖ్య అతిథులను ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ తీన్మార్ డప్పులు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఫంక్షన్ హాలుకు తీసుకువచ్చారు. జెండా వందనం చేసి పావురాలు ఎగురవేశారు. ఈ సమావేశంలో సభ్యుల సమస్యలు, ఇబ్బందులు బ్రాంచ్ లోకల్ సెక్రటరీల ద్వారా తెలుసుకున్నారు. మెంబర్లను ఉద్దేశిస్తూ యూనియన్ భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులో సిబ్బంది సరిపోక పూర్తిస్థాయిలో ఖాతాదారులకు సేవలందించలేకపోతున్నామన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులపాటు బ్యాంకులు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు ఖాతాదారులు సహకరించాలని కోరారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సేవామూర్తుల అవార్డులు



**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** ఇంతింతై,, వటుడింతై అన్నట్లుగా చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరిన ఆయన కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావు అండదండలతో అనతికాలంలోనే జిల్లాలోనే ప్రధాన నాయకుడిగా ప్రాచుర్యం పొందారు. దేశానికి వెన్నుముకగా భాసిల్లుతున్న అన్నదాతలకు సేవ చేసేందుకు వీలుగా సాగునీటి సంఘం అధ్యక్షుడు బాధ్యతలు తీసుకుని సమర్థవంతంగా నిర్వహిస్తూ విమర్శకుల ప్రశంసలను పొందారు. పంటకాలువలకు వన్నె తెచ్చి శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించి రైతు భాందవుడిగా ప్రఖ్యాతి గాంచారు. అటువంటి గారపాటి కుటుంబసభ్యుల సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళారంగ సంస్థ యువ ఆర్ట్స్ థియేటర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవలను అందించిన ఆదర్శ దంపతులకు పలు అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోని పెదపళ్లకు చెందిన గారపాటి శ్రీనివాసరావు, పద్మజ దంపతులను ప్రతిష్టాత్మకమైన స్త్రీశక్తి, సేవామూర్తుల విభాగంలో అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డును స్వీకరించిన విధానం. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ఆదర్శ దంపతుల అవార్డును తెలంగాణ రాష్ట్రంలోని అతిరథ మహారథుల మద్య గారపాటి దంపతులు స్వీకరించారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోనున్న త్యాగరాయ గానసభలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈఅవార్డుల ప్రధానోత్సవం జరిగింది. తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి ఎస్.మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు వెన్నెల గద్దర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎం.వెంకటేశ్వరి, ప్రముఖ నేపథ్య గాయని మధుప్రియ చేతుల మీదుగా గారపాటి దంపతులు ఉత్తమ ఆదర్శ దంపతుల అవార్డును స్వీకరించారు. తన సేవా, సామాజిక దఅక్పథాన్ని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన యువ ఆర్ట్స్ థియేటర్స్‌కు గారపాటి కృతజ్ఞతలు తెలియజేశారు, భవిష్యత్‌లో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడతానని భరోసాను ఇచ్చారు. నా జీవన గమనానికి దిక్సూచి అయిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావుకు జీవితాంతం రుణపడి ఉంటానని సభికుల కరతాళధ్వనుల మద్య ఉద్ఘాటించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెద్దపల్లలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

# ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలి

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** పాడి రైతులు ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలని మండపేట ఎస్ఎహెచ్‌డిసి డిప్యూటీ డైరెక్టర్ .గణపతి రావు, ఆలమూరు ఎడి డాక్టర్ ఎల్.అనిత, మండపేట ఎడి డాక్టర్ ఎస్.ప్రశాంతి అన్నారు. మడికి శివారు చిలకలపాడు వినాయకుని గుడి సమీపంలో మండపేట ఎస్ఎహెచ్‌డిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య ఆరోగ్య రక్షణ శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపశుసంతతి పురోభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ పశు వైద్య శిబిరంలో సుమారు 100 పశువులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌తో గర్భ నిర్ధారణ, గర్భకోశ సంబంధిత వ్యాదులు వంటి వాటికి వైద్యులు ప్రత్యేక పరీక్షలు చేశారని వారు తెలిపారు. అలాగే గాలికుంటు వ్యాధి నివారణకు, వివిధ జంతువులకు సోకే వ్యాధులకు సంబంధించి నిరోధక టీకాలు వేసి సలహాలు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా మండపేట నుంచి15 మంది ట్రైనీ వైద్యులు పాల్గొని ప్రత్యేక వైద్య సేవలు అందజేశారు. అనంతరం పాడి రైతులకు వారంతా పశువుల ఆరోగ్య రక్షణకు సంబంధించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి కృష్ణ, ఈదల రమేష్, పాలూరి బుల్లబ్బాయి, పశు వైద్యులు డాక్టర్ డి.వినోద్ కుమార్, డాక్టర్ జి.భాను ప్రసాద్, మండపేట పశు వైద్యులు డాక్టర్ ఏజిఎన్వి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



## కడియంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం




**కడియం (తూర్పు గోదావరి), విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన కడియం బబ్బిలి బ్రిడ్జి సెంటర్ నందు జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సెంటర్ లో గల స్థూపంవద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ జెమ్మి, చిలుకూరి నాగేశ్వరరావు, నాగిరెడ్డి రామకృష్ణ, గొల్లపల్లి శ్రీను, తోరాటి శ్రీను, గ్రీన్ ల్యాండ్ బాబీ తదితరులు పాల్గొన్నారు.

**జేగురుపాడు నుండి భారీ ర్యాలీ**

మండలం లోని జేగురుపాడు గ్రామం నుండి శుక్రవారం పిఠాపురంలో జరుగు జనసేన ఆవిర్భావ సభకు అధికసంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. కార్లు, మోటార్ సైకిళ్లు తదితర వాహనాల్లో వందలాది మంది కార్యకర్తలు, నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీలో గ్రామ ఎంపిటిసి నాగిరెడ్డి రామకృష్ణ, జెనసేన నాయకులు కర్రి చిన్న బాబు, ఆకుల మూలరాజు, దుడే శివ, నాగిరెడ్డి భాస్కర్, నాగిరెడ్డి కాశీ, రంకిరెడ్డి చిట్టిబాబు, గంగరాజు రమణ, చింతలపూడి సత్తి బాబు, హనుమంతు శ్రీను, చిక్కాల వంశీ, అన్నందేవుల యాదగిరి, పల్ల డాన్, మద్దినాల సాయి, జిగదాపు విజయ్, వనమాలీ శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలి : సిపిఎం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని, సరద్దు బాటు ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. రాజమహేంద్రవరం నగరం అన్నపూర్ణమ్మ పేటలోని గురువారం సిపిఎం ఆధ్వర్యం లో ప్రజాచైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా విద్యుత్ ఛార్జీలుపెరిగిపోయాయని పలువురు బృందం దృష్టికి తీసుకొచ్చారు. పారిశుధ్యం, డ్రెయినేజీలు, రోడ్లు, తాగునీటి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు బి.పూర్ణిమరాజు మాట్లాడారు. ప్రజలు అనేక సమస్యల్ని తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ప్రధానంగా గత సర్కారు ఇల్లు లేని పేదలు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందన్నారు. కాని నేటికీ వారికి ఇళ్ల స్థలం చూపలేదన్నారు.



## వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.2.91లక్షలు

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అన ంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నా రు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,91,194 వచ్చినట్టు ఉపకమిష నరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావుతెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి ఊబలంకకు చెందిన మేడపాటి అశ్విని రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళం ఇచ్చారు. ఆలయ సిబ్బంది దాతలకు స్వామివారి చిత్రపటం అందించారు.



## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఔత్సా హిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీవాణి ధర రామన్ పేర్కొ న్నారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలోని మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, విశాఖపట్నంలోని ఎమ్మెస్ ఎంఈ టెక్నాలజీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యవస్థాపక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రోచాన్సలర్ కె.విజయభాస్కర్‌రాజు అధ్య క్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు జీఎం రామన్ ముఖ్యఅతిథి గా విచ్చేసి మాట్లాడారు. మార్కె టింగ్‌ను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలు స్థాపించి, ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను వినియోగించుకోవాలన్నారు. పారిశ్రామికా భివృద్ధిని వేగవంతం చేసేందుకు భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విధాన కార్యక్రమాలను రూపొందించిందన్నారు.





### 16న శ్రీ లహరి కృష్ణ

## అమృత్ గీతాయన్ ఆల్బమ్ విడుదల

### పోస్టర్ ఆవిష్కరించిన మనుజ్యోతి ఆశ్రమం ప్రతినిధులు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** మనుజ్యోతి ఆశ్రమం వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్" హిందీ ఆడియో ఆల్బమ్ మార్చి 16న తేదీన ఆదివారం గురుజాడ కళాక్షేత్రంలో విడుదల చేయనున్నట్లు మనుజ్యోతి ప్రతినిధి నరవ ప్రకాష్ రావు తెలిపారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్యక్రమా నికి సంబంధించిన పోస్టర్ను, ఇన్విటేషన్ ను ఆశ్రమ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు ఎస్ఎన్ ప్రసాద్,అప్పారావు లు మీడియాతో మాట్లాడారు. 75 ఏళ్లుగా ఒకే దేవుడు ఒకే దేశము, ఒకే కుటుంబం సిద్ధాంతమును ఆచరిస్తూ మనుజ్యోతి ఆశ్రమం ప్రపంచ మంతట దేశీయ సమైక్యత సమావేశాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. దీనిలో భాగం గానే విశాఖ గురజాడ కళాక్షేత్రంలో ఆడియో ఆల్బమ్ విడుదలను ఏర్పాటు చేశామన్నారు. దేవాశీర్ లారి ప్రొడక్షన్ వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ " అను హిందీ ఆధ్యాత్మిక పాటల ఆల్బమ్ విడుదల కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక పాటలు భగవంతుని గురించి జ్ఞానమును తెలుసుకొనుటకు, నేటి నవీన సముదాయ మునకు ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ అధ్యక్షతన జరగనున్న ఈ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్, రిటైర్డ్ డిజిపి సిక్కిం అత్తిలి సుధాకర్, శివానంద ఆశ్రమ స్వామి విష్ణు దేవానంద సరస్వతి, మధ్యప్రదేశ్ కు చెందిన కెప్టెన్ శ్యాంసుందర్ త్రిపాఠి, తదితర ప్రముఖులు హాజరవుతారని వెల్లడిం చారు. ఆశ్రమ అధ్యక్షులు ఉపాజ్ నవరాజ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆశ్రమ ప్రతినిధులు దేవ ఇంద్రన్, జయప్రకాష్ బాలచందర్, పైడ్రాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి నూకంబికా అమ్మవారి దేవస్థానం

## ఈవోగా వెంపలి రాంబాబు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** అనకాపల్లిలోని శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా సింహాచలం దేవస్థానంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంపలి రాంబాబు రాంబాబు నియమితుల య్యారు. శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రాంబాబు ఇటీవల సింహాచలం దేవస్థానంకు బదిలీ అయ్యారు.ఆయనకు సహాయ కమీషనర్ గా పదోన్నతి లభించడంతో అనకాపల్లి దేవస్థానంకు సహాయ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ఇన్చార్జి ఈఓగా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత పనిచేస్తున్నారు. శనివారం వెంపలి రాంబాబు ఈవోగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి.

### మోహనపురంగా పిలవబడే

# తిరుమోగూర్



లోక కల్యాణం కోసం శ్రీమహావిష్ణువు అనేక ప్రదేశాలలో .. అనేక నామాలతో ఆవిర్భవించాడు. తన భక్తులను అనుగ్రహించడం కోసం ఎన్నో క్షేత్రాలలో కొలువయ్యాడు. అలా ఆ స్వామి వెలసిన క్షేత్రాలు విష్ణు స్థానాలుగా .. దివ్య తిరుపతులుగా ప్రసిద్ధి చెందాయి. 12 మంది ఆళ్వారులలో ఎవరో ఒకరు ఆయా క్షేత్రాల్లోని స్వామివారిని కీర్తించినవారే. అలాంటి దివ్య తిరుపతులలో ఒకటిగా 'తిరుమోగూర్' కనిపిస్తుంది. మధుర స్టేషన్ కి సమీపంలో ఈ క్షేత్రం వెలుగొందుతోంది. ఇక్కడి స్వామివారు కాలమేఘ స్వామి పేరుతోను .. అమ్మవార్లు తిరుమోగూర్ వల్లి - మేఘవల్లి పేర్లతోను పూజాభిషేకాలు అందుకుంటున్నారు. దేవతల ప్రార్ధన మేరకు స్వామివారు మోహినీ రూపంలో ప్రత్యక్షం కావడం వలన, ఈ క్షేత్రాన్ని 'మోహనపురం' పేరుతోనూ పిలుస్తుంటారు. ఇక్కడి సుదర్శనుడి ఆలయం చూసితీరవలసిందే. 16 చేతులుకలిగిన సుదర్శనమూర్తిని దర్శించుకోవడం వలన సమస్త పాపాలు నశిస్తాయి. అలాగే దుష్ట గ్రహ పీడలు .. అనారోగ్యాలు .. ఆపదలు తొలగిపోతాయి. తిరుమంగై ఆళ్వార్ ఇక్కడి స్వామివారిని కీర్తించిన తీరు మనసును ఆధ్యాత్మిక తీరం వెంట పరుగులు తీయిస్తుంది.

### కుంభకోణంలో

## పాతాళ శ్రీనివాసుడి సన్నిధి



108 దివ్య తిరుపతులలో ఒకటి గా కుంభకోణం (తిరు కుడంద్రై) కనిపిస్తూ ఉంటుంది. అనేక ఆలయాల సమాహా రంగా ఈ క్షేత్రం దర్శనమిస్తుంది. తమి ళనాడులోని ఈ క్షేత్రంలో స్వామివారు శారంగపాణి పేరుతోను ..అమ్మవారు కోమలవల్లి తాయారు పేరుతోను పూజాభిషేకాలు అందు కుంటున్నారు. ఇక్కడి గర్భగుడి రథం ఆకారాన్ని పోలివుండటం విశేషం. ఆలయానికి ఉత్తర వాకిలి .. దక్షిణ వాకిలి వున్నాయి. ఉత్తరాయణంలో ఉత్తర వాకిలిని తెరవడం మరో విశేషం. పూర్వం సూర్యభగవానుడు సుదర్శన చక్రంతో పోటీపడి తన తేజస్సును కోల్పోయాడు. అప్పుడు ఆయన ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి, స్వామి అనుగ్రహంతో తిరిగి తేజస్సును పొందాడు. ఈ కారణంగానే ఈ క్షేత్రాన్ని భాస్కర క్షేత్రమనే పేరుతోను పిలుస్తుంటారు. సూర్యభగవానుడి అభ్యర్థన మేరకే శారంగపాణి ఇక్కడ ఆవిర్భవించినట్టు స్థల పురాణం చెబుతోంది. ఇక్కడ పాతాళ శ్రీనివాసుడి సన్నిధిని దర్శించి తీరవలసిందే. భూమికి 10 అడుగుల లోతున స్వామివారు కొలువై ఉంటాడు. పెరియాళ్వార్ .. పేయాళ్వార్ .. పూదత్తాళ్వార్ .. నమ్మాళ్వార్ .. ఆండాళ్ .. తిరుమంగై ఆళ్వార్ స్వామి వారిని కీర్తించారు. ఇంతటి మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, సమస్త పాపాలు నశించి .. సకల శుభాలు చేకూరతాయి.

## బంగారం ఆల్‌టైమ్ హై.. ఇక సామాన్యుడికి అందేనా?

బంగారం... భారతీయులకు కేవలం లోహం కాదు, తరతరాలుగా వస్తున్న సంప్రదాయం, పెట్టుబడి సాధనం. పెళ్లిళ్లైనా, పండుగలైనా బంగారం కొనడం మన ఆనవాయితీ. అలాంటి బంగారం ధరలు ఇప్పుడు కొండెక్కుతున్నాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుతున్నాయి. నిన్నటితో పోలిస్తే ఈ రోజు బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం, డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనపడటం వంటి కారణాలతో దేశీయంగా బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మరి, ఈ తరుణంలో బంగారం కొనడం సరైనదేనా? లేక వేచి చూడాలా? నిన్నటితో పోలిస్తే నేడు బంగారం ధరలు : నిన్నటితో పోలిస్తే, దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు పెరిగాయి. సగటున 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.110, 24 క్యారెట్ల గోల్డ్ రూ. 120 మేరకు పెరిగింది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు 90 మేరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్, విజయవాడలో బంగారం ధరలు: హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.8,970 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.8,230 ఉంది. బెంగళూరులో 24



క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.8,978 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.8,230 ఉంది.అటు చెన్నైలో ఈరోజు బంగారం ధర 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.8,978, 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,230 మరియు 18 క్యారెట్ల బంగారం (దీనిని 999 బంగారం అని కూడా పిలుస్తారు) గ్రాముకు రూ.6,785. చేరింది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.8,978 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.8,230 ఉంది. ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా వంటి ప్రధాన నగరాల్లో దాదాపు ఇదే స్థాయిలో బంగారం ధరలు పెరిగాయి. ధరల పెరుగుదలకు కారణాలు: అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరగడం దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడటం వల్ల బంగారం దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. అటు భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారానికి డిమాండ్ పెరిగింది. ద్రవ్యోల్బణం కారణంగా బంగారం వంటి సురక్షిత పెట్టుబడులపై మదుపరులు ఆసక్తి చూపుతున్నారు. బంగారం ధరలపై నిపుణుల అభిప్రాయం: బంగారం ధరలు సమీప భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, ద్రవ్యోల్బణం వంటి అంశాలు బంగారం ధరలకు మద్దతునిస్తాయని వారు భావిస్తున్నారు. అయితే, పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. బంగారం ధరలు ఆకాశాన్నంటుతుండటంతో సామాన్యులకు భారంగా పరిణమిస్తున్నాయి. అయితే, బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునేవారికి మాత్రం ఇది మంచి అవకాశంగా మారింది. ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, కొనుగోలుదారులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవడం మంచిది.

## గర్భిణులకు వెరీ 'గుడ్డు'!

ఉడికించిన కోడిగుడ్డు, పాలు అల్పాహారంగా తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్న విషయం తెలిసిందే. ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు ఇందులో నిక్షిప్తమై ఉండడమే ఇందుకు కారణం. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు.. ఇవన్నీ కోడిగుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. ఇలా ఎన్నో రకాల పోషకాలు కలిగిన చవకైన ఆహారం కాబట్టే ఎక్కడ చూసినా రోజుకు కొన్ని లక్షల గుడ్ల విని యోగం జరుగుతోందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే కొన్ని ఇతర దేశాలతో పోల్చితే ఇది తక్కువే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో కోడిగుడ్డులో ఉండే పోషకాలేంటి? అవి మన శరీరానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకుందాం రండి.. ఉడికించిన కోడిగుడ్డు నుంచి రోజూ మన శరీరానికి అందే పోషకాల శాతం ఎంతో మీకు తెలుసా? ఫోలేట్ - 5 శాతం, సెలీనియం - 22 శాతం, ఫాస్ఫరస్ - 9 శాతం, విటమిన్ ఎ - 6 శాతం, విటమిన్ బి2 - 15 శాతం, విటమిన్ బి5 - 7 శాతం, విటమిన్ బి12 - 9 శాతం. అలాగే 60 గ్రాముల కోడిగుడ్డు నుంచి ప్రొటీన్ - 7.9 గ్రాములు, శక్తి - 103 కేలరీలు, ఇనుము - 1.26 మి.గ్రా, ఫాస్ఫరస్ - 132 మి.గ్రా, క్యాల్షియం - 36 గ్రా, కొవ్వులు - 7.9 గ్రా లభిస్తాయి. వీటితో పాటు క్యాల్షియం, జింక్.. వంటి ఖనిజాలుబీ బి6, డి, ఇ, కె.. విటమిన్లు కూడా కోడిగుడ్లలో సమృద్ధిగా లభిస్తాయి. పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.



దీనిలో ఉండే విటమిన్ ఎబీ ల్యూటిన్, జియా క్సాంథిన్.. లాంటి యాంటీ ఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతో పాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయి. ఒక కోడిగుడ్డులో 1.5 గ్రాముల పచ్చసొన, 213 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్, 75 క్యాలరీలు ఉంటాయి. మనం రోజూ తీసుకునే ఆహారంలో కొలెస్ట్రాల్ 300 మిల్లీ గ్రాములకు మించకూడదు. కాబట్టి రోజూ ఒక గుడ్డు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన కొలెస్ట్రాల్‌లో అధిక మొత్తం లభించినట్లే. జీవక్రియలు సక్రమంగా సాగడంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లే కారణం. అలాగే ఇందులో విటమిన్ సి తప్ప మిగిలిన అన్ని విటమిన్లు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండే కోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడు తుంది. ఎత్తు పెరిగేందుకు సహాయ పడుతుంది. కోడిగుడ్డులోని తెల్లసొనలో ప్రొటీన్లు, నియాసిన్, రైబోఫ్లేవిన్, క్లోరిన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, సల్ఫర్, జింక్.. వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. అలాగే పచ్చసొనలో విటమిన్ ఎ, డి, ఇ అధికంగా ఉంటాయి. వీటితో పాటు ఫోలికామ్లం, ఐరన్, క్యాల్షి యం, కాపర్, సల్ఫర్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా అవ సరం. అలాగే గుడ్డులో లభించే ఐరన్ శరీరంలో సులభంగా కలిసి పోతుంది. శరీరం, గుండె ఆరోగ్యానికి అవసర మైన ఒమేగా - 3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో అధిక మొత్తంలో ఉంటాయి. కోడిగుడ్డులో లభించే ఫోలేట్ పుట్టుకతో సంక్రమించే వ్యాధులను చాలా వరకు తగ్గిస్తుంది. ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయ నంలో వెల్లడ్కెంది. అలాగే గుడ్డులో ఉండే పెప్టైడ్స్ వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కూడా రుజు వైంది. మరో విషయం ఏంటంటే.. మహిళల్లో ఎవరైతే రోజూ క్రమం తప్పకుండా కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటారో వారిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం 24 శాతం తక్కువని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. దీనికి కారణం గుడ్డులో ఉండే కోలిన్ అనే పదార్థం. ఇది మెదడు, నాడీ మండలాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా చాలా అవసరం. ఒక గుడ్డు నుంచి 20 శాతం వరకు కోలిన్ లభిస్తుంది. ఇది కాలేయ జబ్బులు తగ్గించ డంలో, ధమనులు దృఢంగా ఉండడానికి తోడ్పడుతుంది. గుడ్డులో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. శరీరానికి సరైన పోషకాహారం తీసుకోకపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు.

## నోటిని శుభ్రం చేయకపోతే కాన్సర్?


ప్రస్తుత స్మార్ట్ యుగంలో మనలో చాలా మంది ప్రజలు కాన్సర్‌తో బాధపడుతూ ఉండడం మనం తరుచూ చూస్తుంటాం. చాలామంది నోటి కాన్సర్ బాధితులు పొగాకు ఉత్పత్తులు వాడడమే వారికి నోటి కాన్సర్ రావడానికి ప్రధాన కారణమని అందరూ భావిస్తుంటారు. కానీ కొంత మంది మాత్రం ఎటువంటి పొగాకు ఉత్పత్తులు వాడకపోయినప్పటికీ నోటి కాన్సర్ బారిన పడి క్షోభ అనుభవిస్తారు. అసలు జీవితంలో ఒక్కసారి కూడా పొగాకు తినని తమకు నోటి కాన్సర్ ఎలా వచ్చిందా అని చాలా మంది నివ్వెరపోతుంటారు. అందుకు కారణం కూడా లేకపోలేదని పలువురు వైద్యులు సూచిస్తు న్నారు. కేవలం పొగాకు ఉత్పత్తులు వాడితేనే నోటి కాన్సర్ వస్తుందని భ్రమ పడితే అది కరెక్ట్ కాదని చెబుతున్నారు. నోటిశుభ్రత సరిగా పాటించకపోవడం కూడా నోటి కాన్సర్ వచ్చేందుకు ఒక కారణం అని పేర్కొంటున్నారు. ఓ వైద్యుడు కాన్సర్ వచ్చేందుకు గల కారణాలను గురించి వివరిస్తూ... పొగాకు నమలడం కాకుండా నోటి శుభ్రత పాటించని వ్యక్తుల్లో కూడా కాన్సర్ వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. నోటి కాన్సర్ గురించి తక్కువగా అంచనా వేయడం పొరపాటే అవుతుందని వైద్యులు తెలిపారు.




## అంగరంగ వైభవంగా స్వామివారి ఉంజాల్ సేవ

### - అద్దంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి దివ్య కళ్యాణమహోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లను ఉంజాల్ లో సర్వాంగ సుందరంగా వివిధ రకాల పుష్పాలు, పండ్లతో అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. అదేవిధంగా భక్తులు స్వామివారిని అద్దంలో దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అద్దపు సేవ సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో గోవింద నామాలు, శంకు,చక్రం, వంటి ఆధ్యాత్మిక ఆకృతులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పీ రంగరాజ బట్టర్, వేద పండితులు పవన్ కుమార్ ఆచార్యులు, గిరిధ, అన్నవరం దేవస్థానం అధికారులు డిసి చంద్రశేఖర్, ఏఈఓ జగ్గారావు, రాంజీ, వాసు, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే దంపతులు

**పిడుగురాళ్ళ, విశ్వం వాయిస్ న్యూస్:**

శుక్రవారం రోజున కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు భార్య, కుమారుడు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు భార్య, కుమారుడు నిఖిల్ కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పల్నాడు ప్రాంత ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు.



## కూటమి,జనసేన భాగస్వామ్యమై భవిష్యత్తులో రాష్ట్ర పాలనలో చెరగని ముద్ర

**మంచాల సునీల్,పల్లింటి సంజీవ్ ఆధ్వర్యంలో పిఠాపురం జయకేతన సభకు జనసేన శ్రేణులు**
**మీసాల అవినాష్, చింతం వీరబాబు ర్యాలీని ప్రారంభం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
పిఠాపురంలో జరుగుతున్న జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ జయ కేతనం సభకు రాజమహేంద్రరం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. స్థానిక మెరకవీధి నుంచి 24వ డివిజన్ ఇన్‌చార్జ్ మంచాల సునీల్, 10వ డివిజన్ ఇన్‌చార్జ్ పల్లింటి సంజీవ్ నాయకత్వంలో భారీగా బయలుదేరారు. స్థానిక 24వ డివిజన్ మెరకవీధి నుంచి 100 ఆటోలు, 200 బైకులు, 20 కార్లలో ఈ ర్యాలీ పిఠాపురానికి బయలుదేరింది.
స్థానిక విఎల్ పురం జంక్షన్‌లో యువ పారిశ్రామిక వేత్త, రియల్టర్, మీసాల అవినాష్, చింతం వీరబాబు ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 2014లో స్థాపించిన జనసేన పార్టీ 12 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు అవమానాలు ఎదురైనా చెక్కు చెదరని చిరునవ్వుతో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఇంత ఘన విజయం సాధించేలా బలోపేతం చేసారని కొనియాడారు. పిఠాపురం నియోజక వర్గం చిత్రాడ వేదికగా జరుగుతున్న బహిరంగ సభ ద్వారా పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.
కూటమి ప్రభుత్వంలో జనసేన భాగస్వామ్యపై భవిష్యత్తులో రాష్ట్ర పాలనలో చెరగని ముద్ర వేస్తోందన్నారు. 26వ డివిజన్ జనసేన నాయకులు బడే పూర్ణచంద్ర, కంచర్లపల్లి నాగార్జున, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడుపై మంచి విజయం 'హెూలీ'

### - అగ్రవాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్**
చెడుపై మంచి విజయానికి ప్రతీకగా హెూలీ పండుగ జరుపుకుంటామని రాజమండ్రి అగ్రవాల్ సమాజ్ అధ్యక్షులు అశోక్‌కుమార్ సింగానియా తెలిపారు.స్థానిక మోడల్ కాలనీ తరణి ఎన్‌క్లేవ్ వద్ద శుక్రవారం అగ్రవాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు, నీరు,పూవులు పూసుకుని హెూలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్రవాల్ సమాజ్ అధ్యక్షులు అశోక్‌కుమార్ సింగినియా మాట్లాడుతూ హిరణ్య కసుకుడు అనే రాక్షసుడు తాను తప్ప దేవుడు లేడని, ప్రతిఒక్కరు తననే పూజించాలని, లేదంటే వారిని చంపడం, హింసించడం చేశావాడన్నారు. అయితే ఆయనకు పుట్టిన బిడ్డ భక్తప్రహ్లాదుడు శ్రీమన్నారాయణుడిని అచంచల భక్తితో పూజించేవాడని తెలిపారు. తానే దేవుడునని శ్రీమన్నారాయణుడిని పూజించడం మానుకోవాలని భక్తప్రహ్లాదుడిని హిరణ్యకసుకుడు ఎంతగా హింసించినప్పటికీ భక్తప్రహ్లాదుడు శ్రీమన్నారాయణుడినే భక్తి శ్రద్ధలతో పూజించేవాడన్నారు. తన భక్తుడ్కైన భక్త ప్రహ్లాదుడిని కాపాడేందుకు ఆ నారాయణుడే నరసింహస్వామి అవతారంలో వచ్చి హిరణ్యకసుకుడిని హతమార్చి, ప్రజలను రక్షిస్తాడని, ఆ సంఘటనకు గుర్తుగా హెూలీ ఆడతామని తెలియజేశారు.
తమ అగ్రవాల్ సమాజ్ ద్వారా గత 9 ఏళ్ళగా హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీతారమ మహేశ్వరి, జైకిషన్ అగ్రవాల్, పురమల్ అగ్రవాల్, మనోజ్ అగ్రవాల్, డాక్టర్ పియూస్ అగ్రవాల్, శరవన్ గుప్తా, చంద్రప్రకాష్ అగ్రవాల్,




చైతన్య అగ్రవాల్, విజయకుమార్ అగ్రవాల్, సుజి అగ్రవాల్, పెద్దఎత్తు అగ్రవాల్ కుటుంబాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## క్వారీ మార్కెట్ సెంటర్లో బత్తిన కాంస్యవిగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం - నేడు తొలి సేవాకార్యక్రమం**
**రాజకీయాలకు అతీతంగా కమిటీ ఏర్పాటుచేస్తాం**
**బత్తిన సుబ్బారావు సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ బర్రే కొండబాబు వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దివంగత మాజీ మంత్రి,బడుగు బలహీన వర్గాల జనహృదయ నేత బత్తిన సుబ్బారావు పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా రాజకీయాలకు అతీ తంగా ఇకనుంచి సేవా కార్యక్రమాలు నిర్వహి స్తామని బత్తిన సుబ్బారావు సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ బర్రే కొండబాబు చెప్పారు. ఏడాది తిరిగేసరికి తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో బత్తిన సుబ్బారావు పేరు మారుమోగేలా చేస్తామని అన్నారు.శుక్రవారం బర్రే కొండబాబు అధ్యక్షతన సేవా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సేవా సమితి ముఖ్య సలహా దారుగా, అధికార ప్రతినిధిగా కాను బోయిన సాగర్ ను, కార్యదర్శిగా ఎస్.కె.ఖాన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గారా చంటిబాబును నియమించారు. ఈ సందర్భంగా బర్రే కొండబాబు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బత్తిన విగ్రహాలు ఎక్కడ ఉన్నా వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.రాజమండ్రి క్వారీ మార్కెట్ సెంటర్ నుంచి లాలా చెరువు వెళ్ళే రోడ్డులో ప్రస్తుతం ఉన్న బత్తిన విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు.దీని కోసం ఎమ్మెల్యేలు, మంత్రికి వినతిపత్రం అందచేస్తామని చెప్పారు.బత్తిన ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న సమయంలో రాజమండ్రిలోని బడుగు వర్గాల ప్రజలకు ఐదు సెంట్ల భూమి ఉచితంగా ఇళ్ళ కోసం ఇచ్చారని,ఇంతవరకు అలా ఇచ్చిన నాయకుడే లేరని కొండబాబు గుర్తు చేశారు. అనేకమందికి పంటభూములు కూడా ఉచితంగా కేటాయించి బతుకుతెరువు చూపించారని, జెడ్పీ స్థలాలు కూడా ఇచ్చారని,రేషన్ డిపోల ద్వారా దుస్తులు కూడా అందించేవారని వివరించారు. ఆయన పేరున ఈ ప్రాంతంలో సుబ్బారావు నగర్ ఏర్పాటు చేశారని చెప్పారు.బర్మాకాలనీ,కాతేరు తదితర ప్రాంతాల్లో కూడా ఆయన పేరున పేటలు ఉన్నాయని చెప్పారు.ఎన్టీరామారావు ప్రభంజనంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బత్తిన సుబ్బారావు ఒక్కరే ముమ్మిడివరం నుంచి గెలుపొందారని పేర్కొన్నారు. అలాంటి ప్రజా నాయకుడు, మహా నుభావుడు పేరున సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు. రాజ్యాధి కారంలోకి రానిజాతి అంతరించిపోతుందని చెప్పిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇలోచ నావిధానాన్ని అందిపుచ్చుకుని దేశంలో అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ లో అధికారంచేపట్టిన మాన్యవర్ కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం తొలి సేవా కార్యక్రమంగా రాజమండ్రిలో ఒక కుటుం ఓబానికి బియ్యం, కిరాణా, కూరగాయలు, నూత న వస్త్రాలు అందచేస్తామని కొండబాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో బత్తిన సుబ్బారావు కుమార్తె మాటూరి లక్ష్మీ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ముఖ్య సలహాదారుడు కానుబోయిన సాగర్ మాట్లాడుతూ జనహృదయ నేత బత్తిన సుబ్బారావు సేవాసమితి సేవా కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా విస్తృతంగా చేపడతామని చెప్పారు. యువతను సన్మార్గంలో నడిపే విధంగా అబ్దుల్ కలాం స్ఫూర్తితో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎస్.కే.ఖాన్, న్యాయవాది దారా ఆదిశేషు, ప్రసంగించారు.
సమావేశంలో శివ తో ణంగి, చలపతి తోణంగి, చిట్టుమూరి రమేష్, దొం తుమళ్ళ రామ్ కుమార్, దొమ్మేటి లింగేశ్వర రావు, గారా చంద్రశేఖర్, రాములవలస రాము,పప్పు రా జా, పొన్నాడ సతీష్, సిరిపురపు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి కేంద్రంలో పట్టం కట్టడం ఖాయం

**- మోడీకి మరలా అవకాశం ఇచ్చే ఛాన్స్ లేదు**
**- సమీక్షా సమావేశంలో డాక్టర్ టి. కె విశ్వేశ్వర్ రెడ్డి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి. ఫసి ఉల్లా బేగ్ ఆధ్వర్యంలో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజలు ప్రస్తుత ప్రధానమంత్రి మోడీకి మూడుసార్లు అవకాశం ఇచ్చారని ప్రజలు విసిగిపోయి ఇప్పుడు మోడీకి రామ్ రామ్ పలికి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీకి పట్టం కట్టడానికి బలంగా చూస్తున్నారన్నారు. ఇక రామ రామ అన్నా కృష్ణ కృష్ణ అన్నా ప్రజలు ఈసారి మరల అవకాశం మోడీకి ఇవ్వరని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి కొత్తగా ఎన్నికైన కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ నూతన కార్యవర్గం చేత కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బచ్చు బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా మద్దుల సోమరాజు, ప్రధాన కార్యదర్శిగా సింగులూరు సురేష్, ప్రధాన కార్యదర్శిగా అనిమిల్లి మంగరాజు, కార్యదర్శులుగా కానూరు సత్తిబాబు, ఎం.డి. తిమింజిన్, సభ్యులుగా బొంత లక్ష్మీ చందర్రావు, కొల్లి రవి, లంక రమణ, కొవ్వూరు రూరల్ మండలం అధ్యక్షులుగా సంకర కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా కొక్కిరిపాటి కిషోర్, పాలడుగుల వెంకట్రావు, సభ్యులుగా వందే సింహాచలం, ఈతకోట గంగాధర్, గుడాల వీరేష్, ముదునూరి కృష్ణంరాజు, పల్లి శేఖర్, పుచ్చకాయల వెంకట్రావు, చీపుల కృష్ణ, చాగల్లు మండల అధ్యక్షులుగా మట్ట సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ముల్లపూడి హనుమంతు, కొక్కిరిపాటి బుల్లి స్వామి, ప్రధాన కార్యదర్శులుగా సమయ మంత్ర బాల వీర్రాజు, గల్లా భాస్కరరావు, మిక్కిలి శ్రీనివాసరావు, కార్యదర్శులుగా బర్రె వెంకట్ రమణ, పెదవేగి సుబ్రహ్మణ్యం, కొక్కిరిపాటి రాధాకృష్ణ వేణి, కమిటీ మెంబర్లా గొడుగు శ్రీను, తాజుద్దీన్, వేంద్ర లక్ష్మీనారాయణ, అయినం సుబ్రమణ్యం, కేత శ్రీను, రేలంగి విజయ్ కుమార్, తాళ్లపూడి మండల అధ్యక్షులుగా కొడమంచిలి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా ఆలమూరు పోసి బాబు, కవల హరిచంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా గంగుల పేరయ్య, కొప్పాక రామయ్య, నారాయణవరపు దుర్గయ్య, కోడమంచిలి నాగరాజు, కార్యదర్శులుగా సయ్యాల గిరి, షేక్ సాహిద్ బాసి, గంగుల శ్రీనివాసరావు, కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్గా జొన్నకూటి రవికుమార్ ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి. ఫాసి ఉల్లా బేగ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టికే విశ్వేశ్వర రెడ్డి ముందుండి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తూ, నియోజకవర్గాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ శుక్రవారం ఉదయం కొవ్వూరు అసెంబ్లీ నియోజ కవర్గం సమీక్ష సమావేశం జరిపి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, సెక్రటరీలు, సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడియార్, తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శాఖ పుల్లారావు, కొవ్వూరు పట్టణ అధ్యక్షులు బచ్చు బుజ్జిబాబు, చాగల్లు మండల అధ్యక్షులు మట్ట సుబ్బారావు, తాళ్లపూడి మండల అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా రిటైర్డ్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

### - పట్టపగలు వెంకట్రావుకు ఘన సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా రిటైర్డ్ రెవిన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి యేషన్ సర్వసభ్య సమావేశం రాజమండ్రి స్థానిక ఆనం రోటరీ హాల్ వై జంక్షన్ నందు సంఘ గౌరవ అధ్యక్షులు, మరియు రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మారిశెట్టి జితేంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్ర మంలో సంఘ అధ్యక్షులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కోరాడ సూర్యారావు రిటైర్డ్ రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం, సమాజ సేవలో వారు చేయగలిగిన కృషి గురించి ప్రసంగించారు.తదుపరి రాజమండ్రి పుర ప్రముఖులు, సంఘ సేవకులు, రోటరీ కైలాసభూమి నిర్వాహకులు, మహాకాళేశ్వర్ దేవాలయ నిర్మాత పట్టపగలు వెంకట్రావును సముచిత రీతిని సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సాయి తాతారావు,ట్రెజరర్ ఏ వి ఎల్ నారాయణరావు, తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైన కొవ్వూరు డివిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొనడమైనది.సెక్రటరీ తేజోభాస్కరరావు వందన సమర్పణ చేసి ముగించారు.

## వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా చక్ర తీర్థం

### - నరసన్న,పద్మనాభస్వామి,చక్ర పెరుమాళ్ళుకు పంచామృతాభిషేకాలు

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనంత పద్మనాభస్వామి చక్ర పెరుమాళ్ళకు వేద పండితులు ఆధ్వర్యంలో చక్రతీర్థాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం కళ్యాణ మహెూత్సవంలో భాగంగా వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు, ఆలయధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని ఒక పల్లకిపై, మరొక పల్లకిపై అనంత పద్మనాభ స్వామి, చక్ర పెరుమాళ్లను డోలు సన్నాయి, కాకినాడ జిల్లాకు చెందిన కోలాటం, అశేష భక్తుల నరసన్న నామస్మరణలతో గిరి ప్రదక్షణ గావించి, దేవుని కోనేరు వద్ద ఆస్థాన పరిచారు.వేద పండితులు నరసన్న, పద్మనాభ స్వామి పెరుమాళ్లకు విశ్వక్సేన ఆరాధన, పంచామృత అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు స్వామివారిని దేవుని కోనేరు స్నానమాచరింపజేసి రెండు పల్లకిలపై దేవాలయానికి తీసుకువచ్చారు. సాయంత్రం ధ్వజ ఆరోహణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు




పెద్ద ఎత్తున పాల్గొని దేవుని కోనేరులో స్నానాల ఆచరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పవన్ కుమార్ ఆచార్యులు, గిరిధర్, సంతోష్, అన్నవరం దేవస్థానం అధికారులు వాసు, రాంజీ, పలు పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# కూనవరం ఎమ్మార్వో ని కలిసిన పోలవరం నిర్వాసితులు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 300 మంది నిర్వాసితుల వివరాలు ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ లో రాలేదని స్థానిక ఎమ్మార్వో దృష్టికి నిర్వాసితులు తెలియజేశారు. నిర్వాసితుల ప్రతి సందేహాన్ని విని సమాధానాలు చెప్పి బాధిత నిర్వాసితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కరరావు చెలికాని ఉమా, ఎచ్చు రాము, పారి సోమయ్య, సిపిఐ నుండి సూర్యచంద్రరావు, లంబు శ్రీను, డివిజన్ కార్యదర్శి మోహన్ రావు,మీడియా మిత్రులు పాల్గొన్నారు



పెద్దాపురం D కన్వెన్షన్ కళ్యాణ మండపంలో రంగంపేట సర్పంచ్ బలిరెడ్డి దుర్గారావు లక్ష్మి దంపతుల కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధువు స్వాతి శ్రీ, వరుడు సాయి కుమార్ లను ఆశీర్వదించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు,రంగంపేట మండల, గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు. **(పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్)**



# 27,000 మంది భక్తులు శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని తిలకించేలా ఏర్పాట్లు

**ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**
**శ్రీనివాస కళ్యాణోత్సవానికి 300 బస్సులు**
**టిటిడి ఈవో జె. శ్యామలరావు,**

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** వెంకట పాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27,000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టిటిడి అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఆర్డీఏ పరిధిలోని వెంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు. సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న



నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 కట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కల్యాణానికి పూలమాలలు టిటిడి గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం 5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు. శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు. శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5 వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ సర్వశ్రీ నాగలక్ష్మీ, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజు, ఎస్పీ శ్రీ సతీష్ కుమార్, సిఈ శ్రీ సత్యనారాయణ, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# 6 నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పన**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**





**కర్నూలు, విశ్వం వాయిస్ న్యూస్:** 6 నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ పంచాయతీ వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు మంత్రి టీజీ భరత్..ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏ గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కోరగా వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి వర్యులు గారు ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు ఈ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయని.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు 6 నెలలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి.. ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.. యూనిట్ స్థాపన త్వరగా పూర్తయితే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వర్యులు గారు విచ్చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టు స్థాపనకు 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 32 మందికి ప్రత్యక్ష ఉపాధి, 100 మందికి పరోక్ష ఉపాధి కల్పన ఉంటుందన్నారు..టొమాటో కెచప్, టొమాటో పేస్ట్, టొమాటో పికిల్ లాంటి ఉత్పత్తులు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏ రకమైన బాటిల్ లో అయినా కచప్ ఒకటే రకంగా ఉంటుందని ఇక్కడ టొమాటో పంట పండించే రైతులతో మాట్లాడి ప్రత్యేకమైన జిన్ తో టొమాటో పంట పండిస్తే అదే రకమైన కెచప్ లాగా ఉండడంతో పాటు నాణ్యత కూడా ఉండడంతో సేల్ చేసుకునే దానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు.. టొమాటో పంటలు పండించే రైతులకి అటువంటి విషయాల గురించి వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టొమాటో పల్ప్ చేసినట్లయితే రోజు 10 నుండి 15 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. డీహైడ్రేషన్ కి ఐతే రోజు 5 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. ఒకవేళ టొమాటో పంట లేని పక్షంలో మామిడి, బనానా, పపాయ, జామ పండ్లను ప్రాసెస్ చేసుకోవచ్చునన్నారు. జిల్లాలో పత్తికొండ ప్రాంతంలో టొమాటో పంట సాగు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ యూనిట్ ఏర్పడిన తర్వాత టొమాటో లు రోడ్ల మీద పడేసే పరిస్థితి ఎక్కడ ఉండదన్నారు. రానున్న రోజుల్లో ప్రైవేట్ వ్యక్తులు కూడా చాలా మంది ఈ యూనిట్ లు పెట్టేందుకు ముందుకు వస్తారన్నారు. అదే విధంగా తుగ్గలి, దేవనకొండ, క్రిష్ణగిరి, ఆదోని, గోనేగండ్ల, ఆస్పరి, ఆలూరు ప్రాంతాల వారికి ఈ యూనిట్ చాలా ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకి సంబంధించి కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాయితీలు ఇస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించిన సమయంలో ఈ 5 ఏళ్లలో 30 వేల కోట్ల పెట్టుబడులు ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ద్వారా రావాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, టార్గెట్ పెట్టుకొని కష్టపడుతున్నట్లు చెప్పారు. దుబాయికి వెళ్ళిన సమయంలో ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించి చాలా మంది పారిశ్రామిక వేత్తలను కలవడం జరిగిందన్నారు. వారిని కూడా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలని రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించిన వాటిలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ స్థాయిలో వచ్చే అవకాశం ఉందన్నారు.. 2014 నుండి 2019 సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పుడు చంద్రబాబు శంకుస్థాపన చేసిన స్టీల్ ప్లాంట్.. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని.. అన్నింటిని అధిగమించి వచ్చే నెల 19వ తేదిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వలసలు నివారించి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ లో చాలా మేరకు పెద్ద ఎత్తున్న పరిశ్రమలు రానున్నాయన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్ కూడా అవసరమన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా పెన్షన్ మొత్తాన్ని మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు. వైజాగ్ లో కూడా ఎన్నో దిగ్గజ ఐటి కంపెనీ లు రానున్నాయన్నాని మంత్రి పేర్కొన్నారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పత్తికొండకు వచ్చిన సందర్భంగా మన ప్రాంతానికి టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరామని, ఆ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 11 కోట్ల రూపాయలతో టమోటా ప్రాసెస్ యూనిట్ కు శంకుస్థాపన జరిగిందన్నారు. ఇదే విధంగా ఓర్వకల్లు మండలంలో కూడా ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ గారిని పార్లమెంటు సభ్యులు కోరారు .. ఈ కూటమి ప్రభుత్వంలోనే కర్నూలు నుండి బళ్లారికి హైవే రోడ్డు నిర్మాణం కొరకు కేంద్ర మంత్రి ఖడ్గే గారిని కోరడం జరిగిందన్నారు. సాధ్యమైనంత వరకు ఈ ప్రభుత్వ హయాంలోనే రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ అన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు ల పై అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ పరంగా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామనాయుడు, పారిశ్రామిక పరంగా జిల్లాలో టీజీ భరత్ మంత్రివర్యులు ఉన్నారు కావున ఈ ఐదు సంవత్సరాల్లో ఇరిగేషన్ పరంగా మరియు పారిశ్రామికంగా కర్నూలు అభివృద్ధి చెందుతుందని పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ టమాటో పండించే రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఈ టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ను 11 కోట్ల రూపాయలతో తీసుకొని రావడం జరిగిందన్నారు... రాష్ట్రంలో టమోటో పంట లక్ష 20 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే 7 వేల 900 హెక్టార్ల పంట మన జిల్లాలో సాగు అవుతుందని అందులో కూడా 30 నుండి 40 శాతం పంట సాగు పత్తికొండ లో అవుతుందన్నారు.. రేట్ ఉన్నపుడు మార్కెట్ లో అమ్ముకున్నప్పటికీ, మిగతా రోజులలో వాటిని ప్రాసెసింగ్ చేసి వివిధ రకాల ఫార్మాట్ లకు మార్చి వాటిని మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు... వీటి ద్వారా రైతులకు ఉపయోగపడుతుందన్నారు.. వీటి ద్వారా ప్రత్యక్షంగా 32 మంది పరోక్షంగా 100 మంది కి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు... ఏ విధమైన ప్రొడక్ట్స్ ద్వారా లాభాలు వస్తాయనే అంశం మీద కూడా రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.. టొమాటో నే కాకుండా వీటితో పాటు బొప్పాయి, అరటి, జమ లాంటి పండ్లను కూడా ప్రాసెసింగ్ చేసుకోవచ్చునన్నారు... జిల్లాలో అనేక రకాల యూనిట్ లను తీసుకొని రావాలని కలెక్టర్ మంత్రిని కోరారు.. పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాంబాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా టమోటా పంటను సాగు చేస్తూ ఉంటారు, ఒక్కొక్కసారి టమోటా కు గిట్టుబాటు ధర కూడా లేకుండా రేటు పూర్తిగా పడిపోవడం చేత రైతు చాలా నష్టపోతున్నారు, ఇది దృష్టిలో పెట్టుకొని మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు పత్తికొండ నియోజకవర్గంలోని దూదేయకొండ రెవెన్యూ గ్రామ పరిధిలో 11 కోట్ల రూపాయలతో ఈ యూనిట్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఈ యూనిట్ను 6 లేక 7 నెలలు పూర్తి చేస్తామని మంత్రి తెలియజేయడం చాలా సంతోషమన్నారు. ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ లో టమోటోలు మాత్రమే కాకుండా, వివిధ రకాల పండ్లను కూడా ప్రాసెసింగ్ చేయవచ్చునని అన్నారు, ఈ ప్రాంత రైతులు నాణ్యత కలిగిన టమోటాలను పండించాలన్నారు, ఈ ప్రాంత రైతులకు ఏ పంటను పండిస్తే ఈ యూనిట్ కు పనికి వస్తుందో దాని పైప్రభుత్వం రైతులకు శిక్షణ కూడా శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

**శ్రీరంగనాథస్వామి ఆలయ పునఃనిర్మాణానికి**

# కంబాల మూడులక్షలు విరాళం

**-వేద పండితులకు చిరు సత్కారం**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీరంగనాథస్వామి ఆలయ పున:నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మూడు లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. గురువారం రాత్రి ఆయన కోరుకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మహోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరంగనాథ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహభట్టర్ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న విశిష్ట ద్వైత్వ ప్రచారక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి కోటి 50 లక్షలు వరకు ఖర్చు అవుతుందని, తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరగా,స్పందించిన ఆయన కోటి 50 లక్షల రూపాయలు విరాళాలు సేకరించడంలో నావంతు కృషి చేస్తానని తెలిపారు. తాను ఇటీవలే లక్ష్మీనరసింహస్వామి ఆలయం శాశ్వత షెడ్ నిర్మాణానికి మొదటి విడతగా లక్ష రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. అనంతరం మూడులక్షలు రూపాయలు చెక్కును ఇవ్వడం జరిగిందని, కానీ ఆ చెక్కును కమిటీ వారు వినియోగించుకోలేదని తెలిపారు. ఆ మూడు లక్షల రూపాయలను శ్రీరంగనాథ స్వామి ఆలయానికి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని పరిరక్షించడం కోసం,ఆలయాల అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ఇప్పటివరకు ఆరు కోట్ల రూపాయలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. కంబాల పదిమంది వేదపండితులను ఘనంగా సత్కరించి, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, దేశాల నరేష్, పసల గణేష్, కటకం చలం, రామాయణపు సీత, పచ్చారి నం ˆసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.3ను షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలి

**ఆదివాసీ డిఎస్సి తక్షణమే ప్రకటించాలి**
**ఆదివాసి యువతకు ట్రైకార్ రుణాలు తక్షణమే మంజూరు చెయ్యాలి**
**ఆదివాసీ జేఏసీ డిమాండ్**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** జీవో నెం.3ను షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలి,ఆదివాసీ డిఎస్సి తక్షణమే ప్రకటించాలి అని ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేశారు ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించి 100% ఉద్యోగాలు ఆదివాసి పట్ట బద్రులతోనే భర్తీ చేస్తామని అరకులో నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నా రు.లేదా ట్రైబల్ అడ్వైజర్ కమిటీ (టి.ఏ.సి) ని తక్షణమే ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించిన తర్వాతే 2025 జనరల్ డిఎస్సి ప్రకటించాలన్నారు. అలాగే అన్ని ఐటీడీఏ లకు ట్రైకార్ రుణాలు నిధులు 50వేల కోట్లు విడుదల చేసి ఆదివాసి యువతకు స్వయం ఉపాధి అభివృద్ధికై ట్రైకార్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని,అన్ని మండల కేంద్రాల్లో జీడి పిక్కల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. అన్ని ఐటిడిఏ కేంద్రాల్లో ఆదివాసి నిరుద్యోగ యువతకు సివిల్స్ కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించాలన్నారు. 1/70,పెసా,అటవీ హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా, దేవీపట్నం మండలం, ఇందుకూరులో జరిగిన సమావేశంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయి రామ్ రెడ్డి,బిజెపి కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి,ఆదివాసీ మహాసభ ఆర్గనైజర్ అరగంటి వీరభద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హలో ఎచ్చెర్ల.... ఛలో పిఠాపురం

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా విశ్వక్సేన్ ఆధ్వర్యంలో భారీగా కార్లుతో, బస్సులతో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తరలివెళ్లటం జరిగింది. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం చిత్రాడ సభకు నాయకులు, జనసైనికులు కోసం ఏర్పాటు చేసిన బస్సు లు, కార్లు లు తో ఈ రోజు ఉదయం ఎచ్చెర్ల నియోజకవర్గం ముఖద్వారం పైడిభీమవరం నుంచి భారీగా జనసాంద్రంతో బయలుదేరటం జరిగింది. ఈ సభకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సమన్వయ కమిటీ సభ్యులు వడ్దాది శ్రీనివాసరావు ,కాకర్ల బాబాజీ, బాలి అప్పలనాయుడు ఇంచార్జ్ విశ్వక్సేన్ ఆధ్వర్యంలో దగ్గరుండి జనసైనికులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాటు నిర్వహించారు.



జనసైనికులకు జాగ్రత్తలు పాటించాలి అని సూచనలు ఇచ్చిన శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు భూపతి అర్జున్, జి.సిగడాం మండల అధ్యక్షులు మీసాల రవి కుమార్, శ్రీకాకుళం జిల్లా జనసేన కార్యదర్శి వడ్దాది శ్రీను, బొంతు విజయ్ కుమార్, రణస్థలం మండల జనసేన నాయకులు మైలపల్లి రాంప్రసాద్ అలాగే మండల నాయకులు.



# సాంప్రదాయ చీరలో అనన్య నాగళ్ల

సాంప్రదాయ చీరలో అనన్య నాగళ్ల సొగసైన లుక్ అనన్య నాగళ్ల ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రాలను పంచుకున్నారు. ఆమె నీరుసిండియా ద్వారా అందమైన చీర కట్టుకుంది. ఆమె ఆభరణాల గ్యాలరీ నుండి సొగసైన నగలతో జత చేసింది. అనన్య నాగళ్ల తెలుగు చిత్ర పరిశ్రమలో వర్ధమాన నటి. మల్లేశం సినిమాతో ఆమె తెరంగేట్రం చేసింది. చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. ఇది విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకుంది. ఈ చిత్రంలో ప్రియదర్శి ప్రధాన పాత్ర పోషించారు. వకీల్ సాబ్‌తో ఆమెకు పెద్ద బ్రేక్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె పవన్ కళ్యాణ్ సరసన నటించింది. ఈ పాత్ర ఆమెను ప్రేక్షకులలో మరింత ప్రాచుర్యం పొందింది. ఆ తర్వాత ఆమె పలు చిత్రాలకు పనిచేశారు. ఆమె చివరిగా శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్‌లో కనిపించింది. ఇది 2024లో విడుదలైన తెలుగు కామెడీ థ్రిల్లర్. రచయిత మోహన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వెన్నెల కిషోర్ ప్రధాన పాత్ర పోషించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహాదాస్యం, ప్రభాకర్ మరియు మురళీధర్ గౌడ్ తారాగణం. అనన్య నాగళ్ల ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రాలను పంచుకున్నారు. ఆమె నీరుసిండియా ద్వారా అందమైన చీర కట్టుకుంది. ఆమె ఆభరణాల గ్యాలరీ నుండి సొగసైన నగలతో జత చేసింది.



## క్లోజప్ పిక్స్‌తో

# బ్యూటీ కిల్లింగ్

ఆ సినిమాలో దిశా నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అంటూ చాలా మంది ప్రశంసలు కురిపించడంతో బాలీవుడ్‌లో ఈ అమ్మడు బిజీ అయింది. 2015లో మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ సినిమాతో దిశా పటాని హీరోయిన్‌గా పరిచయం అయింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాన్ని సొంతం చేసుకోలేక పోయింది. దాంతో దిశా పటానీ తెలుగులో ఒకటి రెండు చిన్న ఆఫర్లు వచ్చినా తిరస్కరించి బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ వచ్చింది. లోఫర్ సినిమా నిరాశ పరచినా దిశా పటానికి బాలీవుడ్‌లో ఎంఎస్ ధోని సినిమాతో మొదటి విజయం దక్కింది. ఆ సినిమాలో దిశా నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అంటూ చాలా మంది ప్రశంసలు కురిపించడంతో బాలీవుడ్‌లో ఈ అమ్మడు బిజీ అయింది. 2016లో విడుదలైన 'ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో బాలీవుడ్‌లో ఆఫర్లు సొంతం చేసుకుంది. హిందీ సినిమాల కంటే ముందు చైనీస్ మూవీలో ఈమెకు ఛాన్స్ రావడం విశేషం. చైనీస్ మూవీలో కనిపించిన ఈ అమ్మడు ఆ తర్వాత అక్కడ సినిమాలు చేయలేదు. చైనీస్ మూవీ కుంగ్ ఫూ యోగా తర్వాత బాలీవుడ్‌లో ఈమె వరుసగా సినిమాలు చేసింది. ఏడాదికి ఒకటి రెండు సినిమాల చొప్పున బిజీ హీరోయిన్‌గా మారింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్‌గా షేర్ చేయడం ద్వారా అత్యధిక ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది.

# ఆది-నిక్కీ రొమాంటిక్ మూమెంట్స్!



టాలీవుడ్‌లో ప్రత్యేకమైన పాత్రలతో గుర్తింపు పొందిన ఆదిపినిశెట్టి, కోలీవుడ్‌లో తన గ్లామర్, పెర్ఫార్మెన్స్‌తో మెప్పించిన నిక్కీ గల్రాని ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో కూడా అందరికీ ఇన్స్పిరేషన్‌గా మారారు. ఒకరిపై ఒకరు ప్రేమను పంచుకుంటూ సినిమాల్లో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ఈ జంట, ప్రేమ వివాహం చేసుకుని జీవితంలోని కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. సినిమాల ద్వారా పరిచయమైన వీరి ప్రేమ దశలవారీగా పెరిగి చివరకు పెళ్లి బంధంగా మారింది. ఈ జంట తరచుగా తమ సంతోష క్షణాలను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది. ఇప్పుడు మాల్దీవుల్లో వీరిద్దరూ కలిసి ఎంజాయ్ చేస్తున్న వెకేషన్ ఫోటోలు ట్రెండింగ్‌లో ఉన్నాయి. సముద్ర తీరంలోని సూర్యాస్తమయ సమయాన్ని వీరు ఎంతో రొమాంటిక్‌గా ఆస్వాదిస్తున్నారు. ఒక ఫోటోలో నిక్కీ లియోపార్డ్ ప్రింటెడ్ డ్రెస్‌లో హాట్ లుక్‌తో మెరిసిపోగా, ఆదిపినిశెట్టి క్యాజువల్ అవతార్‌లో స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. సముద్రం పక్కన సూర్య కాంతిలో వీరి డిన్నర్ సెటప్ మరింత అందంగా కనిపిస్తోంది. అలాగే, మరొక ఫోటోలో ఆదిపినిశెట్టి భుజంపై పక్షి కూర్చొని ఉండగా, వెనుక భాగంలో నిక్కీ ఫన్నీ ఎక్స్‌ప్రెషన్ ఇస్తూ మరింత ఫ్రెష్ వైబ్ తెచ్చింది. ఈ జంట తమ ప్రయాణాన్ని మధురంగా మార్చుకోవడంలో ఎప్పుడూ ముందుంటుంది. హెూటల్ గదిలో నిక్కీ నీలి కలర్ డ్రెస్‌లో స్టన్నింగ్‌గా కనిపిస్తుండగా, ఆదిపినిశెట్టి వెనుక నుంచి ఆమెను హత్తుకుని ఉన్న ఫోటో వీరి కెమిస్ట్రీ ఎంత స్పెషల్‌గా ఉందో చూపిస్తోంది. ఇక విమాన ప్రయాణంలో కూడా వీరిద్దరూ స్టైలిష్ లుక్స్ అదరగొట్టారు. ప్రస్తుతం వీరిద్దరూ తమ కెరీర్ పరంగా ఆసక్తికరమైన ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు. ఆదిపినిశెట్టి త్వరలోనే ప్రధాన పాత్రలో కొన్ని విభిన్న కథా చిత్రాల్లో నటించబోతున్నాడు. ముఖ్యంగా అఖండ 2లో అతను విలన్ గా కనిపించబోతున్నాడు. మరోవైపు నిక్కీ గల్రాని తన తమిళ, మలయాళ సినిమాలతో బిజీగా ఉంది. పెళ్లి తర్వాత కూడా ఇద్దరూ సినిమాలను బ్యాలెన్స్ చేస్తూ తమ వ్యక్తిగత జీవితం, కెరీర్‌ను సమర్థంగా నిర్వహిస్తున్నారు.

# ఇంకా ఎన్ని రోజులు నిఖిల్..?




3 ఏళ్ల క్రితం కార్తికేయ 2 తో సూపర్ హిట్ అందుకున్నాడు యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సీక్వెల్ సినిమా పాన్ ఇండియా ఆడియన్స్ ని మెప్పించింది. దాంతో సినిమా నేషనల్ లెవెల్ లో ఒక రేంజ్ సక్సెస్ అందుకుంది. కార్తికేయ 2 చూసిన నార్త్ ఆడియన్స్ కార్తికేయ 1 ని కూడా చూశారు. ఇక అదే సీక్వెల్ కార్తికేయ 3 కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. 2022 లో కార్తికేయ 2 తో సూపర్ హిట్ అందుకున్న నిఖిల్ ఆ తర్వాత 18 పేజెస్, స్పై, అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాలు చేశాడు. కార్తికేయ 2 తర్వాత ఊహించిన స్థాయిలో ఏ సినిమా సక్సెస్ అందుకోలేదు. ఐతే ప్రస్తుతం నిఖిల్ రెండు భారీ సినిమాలు చేస్తున్నాడు. అందులో ఒకటి ఇండియా హౌస్ కాగా మరోటి స్వయంభు. ఈ రెండు సినిమాలు సెట్స్ మీదకు వెళ్లి చాలా రోజులు అయ్యింది. ఇండియా హౌస్ సినిమాను రామ్ చరణ్ నిర్మాణ సారధ్యంలో వస్తుంది. స్వయంభు పీరియాడికల్ మూవీగా రాబోతుంది. ఈ రెండు సినిమాల గురించి అసలేమాత్రం బజ్ లేదు. ఇండియా హౌస్ సినిమా ఎనౌన్స్ మెంట్ రోజే గ్లింప్స్ వదిలారు ఆ తర్వాత సినిమా ఎక్కడిదాకా వచ్చింది అన్నది తెలియలేదు. మరోపక్క స్వయంభు సినిమా గురించి కూడా ఎలాంటి అప్డేట్స్ లేవు. ఎంత పాన్ ఇండియా సినిమాలైనా సరే సరైన ప్రమోషన్స్ లేనిదే ఆడియన్స్ పట్టించుకోవట్లేదు. అలాంటిది నిఖిల్ సినిమాలు సెట్స్ మీద ఉన్నా సరే ఎలాంటి అప్డేట్స్ బయటకు రావట్లేదు. ముఖ్యంగా కార్తికేయ 2 లాంటి సక్సెస్ అందుకున్న తర్వాత నిఖిల్ ఇలా సైలెంట్ అయిపోవడం అందరినీ షాక్ అయ్యేలా చేస్తుంది. నిఖిల్ కార్తికేయ 2 తో నేషనల్ వైడ్ గా ఫాలోయింగ్ ఏర్పరచుకున్నాడు. అలాంటి హీరో సినిమా ఇంత లేట్ గా రావడం ఆడియన్స్ ని షాక్ అయ్యేలా చేస్తుంది. మరి నిఖిల్ ఈ సినిమాల గురించి ఎందుకు ఇంత లేట్ చేస్తున్నాడు అన్నది క్లారిటీ లేదు. నిఖిల్ మాత్రం తన సినిమాలు పూర్తి చేసే దాకా సైలెంట్ గా ఉండి ఆ తర్వాత ప్రమోషన్స్ మొదలు పెట్టాలని చూస్తున్నట్టు తెలుస్తుంది. మరి నిఖిల్ సినిమాల పరిస్థితి ఏంటి అవి ఎక్కడిదాకా వచ్చాయి అన్నది తెలియాల్సి ఉంది.

## మూవీ రివ్యూ

# దిల్ రూబా

నటీనటులు: కిరణ్ అబ్బవరం- రుక్సర్ థిల్లాన్- ఖ్యాతి డేవిడ్సన్- జాన్ విజయ్- ఆనంద్- సత్య- ఆడుగళం నరేన్- తులసి- సమీర్- వాసు ఇంటూరి తదితరులు
సంగీతం: సామ్ సీఎస్ ఛాయాగ్రహణం: డేనియల్ విశ్వాస్ నిర్మాతలు: విక్రమ్ మెహ్రా- మ సిద్దార్థ్ ఆనంద్ కుమార్- జోజో జోస్- రవి- రాకేశ్ రెడ్డి రచన-దర్శకత్వం: విశ్వ కరుణ్




**కథ :** సిద్ధు (కిరణ్ అబ్బవరం) జీవితంలో ఒకేసారి రెండు గట్టి ఎదురు దెబ్బలు తిన్న కుర్రాడు. తన నుంచి సాయం పొందిన వ్యక్తే మోసం చేయడంతో సిద్ధు తండ్రి ఆత్మహత్య చేసుకుని చనిపోగా.. ఆ సమయంలో తన వెంట నిలుస్తుందని ఆశించిన గర్ల్ ఫ్రెండ్ మ్యాగి (ఖ్యాతి డేవిడ్సన్) అతణ్ని అపార్థం చేసుకుని వేరే పెళ్లి చేసుకుని దూరమవుతుంది. దీంతో మనుషుల మీద.. ముఖ్యంగా అమ్మాయిల మీద ద్వేషం పెంచుకుని ఉన్న ఊరు విడిచిపెట్టి మంగళూరుకు వెళ్లిపోతాడు సిద్ధు. అక్కడ అతడికి అంజలి (రుక్సర్ థిల్లాన్) పరిచయం అవుతుంది. ఆమెకు సిద్ధు నచ్చి తన వెంటపడుతూ ఉంటుంది. కొంత కాలానికి సిద్ధుకు కూడా ఆమె నచ్చుతుంది. ఇద్దరూ ప్రేమలో పడి అంతా సాఫీగా సాగుతున్న సమయంలో.. సిద్ధు వ్యవహార శైలి వల్ల ఇద్దరి మధ్య సమస్యలు మొదలవుతాయి. తన తీరు మార్చుకోమని అంజలి ఎంత చెప్పినా సిద్ధు వినిపించుకోడు. దీని వల్ల అతనేం కోల్పోయాడు.. చివరికి అతను మారాడా లేదా.. చివరికి సిద్ధు-అంజలి జంట కలిసిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ :** 'అవసరం తీరాక చెప్పే థ్యాంక్స్ కు.. తప్పు చేశాక చెప్పే సారీకి నా దృష్టిలో విలువ లేదు''.. 'దిల్ రూబా'లో హీరో చెప్పే ఫిలాసఫీ ఇది. ఈ సినిమా నడిచేదే ఈ పాయింట్ మీద. కానీ ఎవ్వరైనా థ్యాంక్స్ ఎందుకు చెబుతారు? ఒక అవసరం తీరాకే కదా. మరి సారీ ఎప్పుడు చెబుతారు? తప్పు చేసినపుడే కదా. కాబట్టి ఈ డైలాగ్ లో లాజిక్ కనిపించదు. 'దిల్ రుబా'లో హీరో పాత్ర చిత్రణ కూడా ఈ డైలాగ్ లాగే ఉంటుంది. తన జీవితంలో ఏదో ఒక విషాదం చోటు చేసుకుందని.. ఒకరు మోసం చేశారని.. ఇంకొకరు అపార్థం చేసుకున్నారని.. ఒక ఫిలాసఫీ రాసుకుని "నేను థ్యాంక్స్ చెప్పను.. సారీ చెప్పను" అంటూ మొండిపట్టు పట్టుకుని కూర్చోవడం అర్థరహితంగా అనిపిస్తుంది. మూర?ంగా ప్రవర్తించే హీరో పాత్రతో కనెక్ట్ కావడం చాలా కష్టం. అలాంటపుడు ఆ పాత్రతో ఎలా ట్రావెల్ అవుతాం.. తన కథతో ఎలా రిలేట్ అవ్వగలం? అక్కడక్కడా కొన్ని ఇంట్రెస్టింగ్ సీన్లు ఉన్నా.. డైలాగులు పేలినా.. పాటలు కూడా ఆకట్టుకున్నా.. ఓవరాల్ గా చూస్తే 'క' తర్వాత కిరణ్ అబ్బవరం నుంచి ఆశించే సినిమా కాదు 'దిల్ రూబా'. 'దిల్ రూబా'లో ఒక సీన్లో హీరో అర్ధరాత్రి హీరోయిన్ తో కలిసి బీచ్ లో కార్లో కూర్చుని ఉంటాడు. అప్పుడక్కడికి పోలీసులు వస్తారు. ఎవరా అమ్మాయి అని సీఐ అడిగితే.. "నా పెళ్లాం, బర్త్ డే చేసుకోవడానికి ఇక్కడికొచ్చాం" అంటాడు హీరో. అప్పుడు ఆ అమ్మాయి నా కూతురురా అంటూ చావు కబురు చల్లగా చెబుతాడు సీఐ. ఎంత బ్రాడ్ మైండెడ్ ఫాదర్ అయినా సరే.. అర్ధరాత్రి వేళ ఒక అబ్బాయితో బీచ్ లో తన కూతురు కనిపిస్తే ఎలా రియాక్ట్ అవుతాడో మనకొక అంచనా ఉంటుంది. కానీ ఆ తండ్రి మాత్రం కూల్ గా హీరోతో సంభాషణ జరుపుతుంటాడు. హీరోయిన్ ఇంకా కూల్ గా తండ్రి పక్కకు వచ్చి నిలబడుతుంది. వీళ్ల పాత్రలే ఇలా ఉన్నాయనుకుంటే.. తన మాజీ లవర్ లవ్ స్టోరీ ఇబ్బందుల్లో ఉందని దాన్నిచక్కబెట్టడం కోసం ఆర్నెల్ల ప్రెగ్నెంట్ అయిన అమ్మాయి యుఎస్ నుంచి ఇండియాకు వస్తుంది. ఆ మాజీ లవర్ కాలేజీలోనే గెస్ట్ లెక్చరర్ గా చేరుతుంది. తన ఇంట్లోనే తిష్ట వేస్తుంది. ఆమె భర్త.. భార్య మాజీ లవర్ కు ఫోన్ చేసి తను జాగ్రత్త బ్రో అంటాడు. ఇలాంటి పాత్రలు.. సన్నివేశాలు చూసి ఎలా రియాక్టవ్వాలో అర్థం కాదసలు. పాత్రలేమో ఇంత 'అల్ట్రా మోడర్న్'గా ఉంటే.. 'దిల్ రూబా' కథేమో చాలా పాతగా అనిపిస్తుంది. 'దిల్ రూబా'లో కేవలం ప్రేమకథ వరకు చూస్తే మెరుగ్గానే అనిపిస్తుంది. బ్రేకప్ తాలూకు బాధతో మొదలయ్యే హీరో కథ ఆరంభంలో ఆసక్తికరంగానే అనిపిస్తుంది. మొదట్లో కొన్ని సన్నివేశాలు.. డైలాగులు.. చూస్తే బాగా డెప్త్ ఉన్న లవ్ స్టోరీ చూడబోతున్న సంకేతాలు కనిపిస్తాయి. మంగళూరు నేపథ్యంలో ప్లెజెంట్ విజువల్స్ తో కొంత వరకు దర్శకుడు సినిమాను బాగానే నడిపించాడు. రుక్సర్ థిల్లాన్ క్యారెక్టర్.. ఆమెతో హీరో జర్నీ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తాయి. సత్య కామెడీ కూడా కొంత వర్కవుట్ అయింది. హే జింగిలి పాట కూడా హుషారుగా సాగడంతో తొలి గంటలో 'దిల్ రుబా' ఓకే అనిపిస్తుంది. ఐతే సాఫీగా సాగిపోతున్న ప్రేమకథలోకి విలన్ని తీసుకొచ్చి యాక్షన్ టచ్ ఇద్దామని చేసిన ప్రయత్నమే బెడిసికొట్టింది. ఇందులో విలన్ పాత్ర పేరు.. జోకర్. జాన్ విజయ్ చేసిన ఆ పాత్ర నిజంగా 'జోకర్'ను తలపించేలా ఉంటుంది. మొదట్లో ఆ పాత్రకు ఇచ్చే బిల్డప్ కి.. తర్వాత ఆ పాత్ర ప్రవర్తించే తీరుకు అసలు పొంతన ఉండదు. ఈ కథలో ఆ పాత్ర అస్సలు సింక్ కాలేదు. విలన్ కనిపించినపుడల్లా చికాకు పుట్టేలా సాగుతాయి సన్నివేశాలు. ఓవైపు హీరో-హీరోయిన్ల మధ్య గొడవ.. ఎడబాటు.. అపార్థాలు.. ఇవన్నీ కూడా ఏమాత్రం ఆసక్తి రేకెత్తించని విధంగా సాగుతుంటే.. ఇంకోవైపు విలన్ ట్రాక్ విసిగిస్తుంది. దీని వల్ల ద్వితీయార్థంలో 'దిల్ రూబా' పూర్తిగా ట్రాక్ తప్పేసింది. ఇటు ప్రేమకథా చెడిపోయి.. అటూ యాక్షన్ టచ్ ఉన్న అంశాలూ రంజిపజేయక చివరికి 'దిల్ రూబా' రెంటికీ చెడ్డట్లు తయారైంది. ప్రథమార్ధంలో లవ్ స్టోరీ.. పాటలు.. కిరణ్-రుక్సర్ మధ్య వచ్చే కొన్ని సన్నివేశాల కోసం 'దిల్ రూబా'పై ఓ లుక్కేయొచ్చు కానీ.. అంతకుమించి ఆశిస్తే కష్టం.

**నటీనటులు :** కిరణ్ అబ్బవరం లవర్ బాయ్ పాత్రలో ఆకర్షణీయంగా కనిపించాడీ చిత్రంలో. ఇప్పటిదాకా కెరీర్లో తనకిది బెస్ట్ లుక్ అని చెప్పొచ్చు. ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ ఇచ్చాడు. డ్యాన్సులు.. ఫైట్లలో ఆకట్టుకున్నాడు. కానీ ఆవేశం చూపించాల్సిన సన్నివేశాల్లో డైలాగ్ డెలివరీ మాత్రం పర్ఫెక్టుగా లేదు. రుక్సర్ థిల్లాన్ చూడ్డానికి బాగుంది. తన పెర్ఫామెన్స్ కూడా ఓకే. సెకండ్ హీరోయిన్ ఖ్యాతి డేవిడ్సన్ పర్వాలేదు. విలన్ పాత్ర చేసిన జాన్ విజయ్ గురించి చెప్పడానికేమీ లేదు. ఆయన్ని ఇలాంటి పాత్రల్లో.. నటనతో చాలా సినిమాల్లో చూశాం. సత్య కామెడీ కొంత నవ్వించింది. కానీ 'మత్తు వదలరా-2' తర్వాత తన నుంచి ఇంకా ఎక్కువ నవ్వులు ఆశిస్తాం. ఆడుగళం నరేన్.. ఆనంద్.. తులసి.. సమీర్.. వీళ్లంతా పాత్రల పరిధి మేర నటించారు.

**సాంకేతిక వర్గం:** సామ్ సీఎస్ పాటల్లో 'హే జింగిలి' ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు కూడా ఓకే. బ్యాగ్రౌండ్ స్కోర్ విషయంలో సామ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. లవ్ సీన్లలోనే కాక.. యాక్షన్ ఎపిసోడ్లలో కూడా బీజీఎం ఆకట్టుకుంటుంది. డేనియల్ విశ్వాస్ ఛాయాగ్రహణం ఓకే. మంగళూరు నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్లెజెంట్ గా అనిపిస్తాయి. ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ విశ్వ కరుణ్ ఎంచుకున్న కథలో ఏమంత కొత్తదనం లేదు. ఎగ్జిక్యూషన్ కూడా సోసోగా అనిపిస్తుంది. అతను డైలాగుల వరకు మెప్పించాడు. లవ్ స్టోరీ వరకు ఓ మోస్తరుగా డీల్ చేసినా.. ఈ కథకు యాక్షన్ టచ్ ఇవ్వడానికి చేసిన ప్రయత్నంలో అతను గాడి తప్పేశాడు.

**చివరగా: దిల్ రూబా.. మనసుకు తాకలేదు రేటింగ్- 2.25/5**

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com